## ప్రమాదంపై చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

అమరావతి, నవంబర్ 3 : రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచి వేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.


Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి


## రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

### - మృతుల కుటుంబాలకు 2 లక్షల సాయం ప్రకటన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 3 : తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.


సంపుటి: 16 | సంచిక: 169 | కరీంనగర్ | మంగళవారం 4 నవంబర్ 2025 | పేజీలు: 12 | వెల: 2.00


# చేవెళ్ళ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



- ఆర్టీసీ బస్సును ఢీకొన్న కంకర టిప్పర్
- ప్రమాదంలో 20 మంది మృతి
- పులువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబర్ 3 : రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి

11లో

రాజకీయ దురుద్దేశంతోనే

# ఎస్ఎల్‌బిసి పడావు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కేసీఆర్
- కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నాగర్‌కర్నూల్, నవంబర్ 3 : రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి... అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిప్లలెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర

11లో

పత్తి కొనుగోళ్లతో

# సిసిఐ నిబంధనలు మార్చాలి

### - కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, నవంబర్ 3 : పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

11లో



కోదండరామ్‌తో

# మంత్రుల భేటీ

### - జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : జూబ్లీహిల్స్ బైపోల్ లో కాంగ్రెస్ కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి... తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం

11లో

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

- కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ
- జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి
- రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే
- బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, నవంబరు 3 : పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చారు. కారు, బుల్డోజర్ల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్సార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద

11లో

# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

- తేమ పేరుతో మోసం చేస్తున్నారు
- జిల్లా పర్యటనలో కవిత విమర్శలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆదిలాబాద్, నవంబర్ 3 : రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటిం చారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ

11లో



# ఈ ప్రమాదం యాదృచ్ఛికం మాత్రమే

### - రోడ్లు బాగా లేకపోవడం కానేకాదు - ఎంపి మల్లు రవి కీలక వ్యాఖ్యలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : చేవెళ్ల బస్సు యాక్సిడెంట్‌పై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగోలేకపోవడం వల్లనో.. కాంగ్రెస్ పనిచేయకపోవడం వల్లనో యాక్సిడెంట్ జరగదని తెలిపారు. ఇది రెగ్యులర్‌గా జరిగిన యాక్సిడెంట్ మాత్రమే అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్‌పై యాక్సిడెంట్లు జరిగి చనిపోలేదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మల్లు రవి మాట్లాడుతూ.. చేవెళ్లలో బస్సు యాక్సిడెంట్ జరిగి

11లో

ప్రమాద ఘటనపై

# సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

### - తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి,నవంబర్ 3 : చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స

11లో

బస్సు ప్రమాద ఘటనపై

# కెసిఆర్ దిగ్భ్రాంతి

### - సంతాపం ప్రకటించిన కెటిఆర్, కవిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబర్ 3 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికం గా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని

11లో

ప్రమాద ఘటనపై

# ప్రజల ఆగ్రహం

### - ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీసిన జనం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబర్ 3 : చేవెళ్ల మండలంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కాలయ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. బస్సు ప్రమాదం జరిగిన చాలా సమయం తరువాత ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకోవడంతో.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యేను

11లో

ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో

# తీవ్ర విషాదం

### - ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రమాదంలో దుర్మరణం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబర్ 3 : రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. గత నెల

11లో





# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

## - అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది - స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి - అధికారులతో సమీక్షించిన మత్రి పొన్నం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, డస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ కోసం

## - మరో జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం - వ్యాపార విస్తరణకు దేశ, విదేశాల్లో పరిశోధనలకు పరస్పర సహకారం - సింగరేణి సిఎండి ఎన్. బలరామ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3: సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పరిశోధనా సంస్థలతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటోంది. సోమవారం నాగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న కేంద్ర గనుల శాఖ అనుబంధ స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన జవహర్లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ వారితో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమాచారం అందించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (పిపి) కె.వెంకటేశ్వర్లు, పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఒప్పందం ఉద్దేశాలను వివరించారు. సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున దేశ, విదేశాల్లో వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలని నిర్ణయించిందని, వీటిలో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పైన ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధన రంగంలో దశాబ్దాల అనుభవం గల ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో సాంకేతిక సహాయం, పరస్పర సహకారంతో వ్యాపార భాగ్యస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించామన్నారు . తాము ఒప్పందం కుదుర్చుకున్న జె.ఎన్.ఎ.ఆర్.డి.డి.సి. సంస్థ అల్యూమినియం రంగంలోనూ, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కీలక ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ పలు జాతీయ సంస్థలకు సాంకేతిక సహాయం అందిస్తోందని, అలాగే ఈ రంగాలలో వర్క్ షాపులు, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఈ సంస్థతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దేశంలోనే కాక విదేశాలలో కూడా సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పరిశోధనలకు ఖనిజాల ఉనికి తదితర అంశాలు కచ్చితంగా నిర్ధారించుకోవడానికి ఈ పరిశోధన



సంస్థ సహకారాన్ని తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో లభ్యమయ్యే ఓవర్ బర్డెన్ లో, ఎస్టీపీపీలోని ఫ్లైయాష్ లో సింగరేణి సమీప ప్రాంతాల్లోని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి ప్రాథమికంగా నిర్ధారించబడిందని, దీనిపై లోతుగా పరిశీలించడానికి ఈ సంస్థ సహకారం తీసుకుంటామన్నారు. భూ విజ్ఞాన శాస్త్రం, ఖనిజ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి , శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. వారి పరిశోధన శాలలను కూడా వినియోగించుకోవడానికి వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ, సింగరేణితో ఒప్పందం కుదరటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణికి మైనింగ్ లో అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవంతో కీలక ఖనిజ రంగంలోనూ కచ్చితంగా రాణించగలదని అభిప్రాయపడ్డారు. తమ ఒప్పందం పరస్పరం లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, తిరుమలరావు, జీఎం (కో-ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎంలు రాందాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

## - రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి - నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి - మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి






(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, నవంబర్ 03 : చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మత్స్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, నవంబర్ 03 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్ వాడకు చెందిన రౌతు మంగమ్మ, మంచిర్యాల పట్టణం హమాలీవాడకు చెందిన సూరం మల్లయ్య తమకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. దండేపల్లి మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కొల్లూరి సుగుణ తన ఇంటి స్థలంలో వేరొక వ్యక్తి చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసి అక్రమ నిర్మాణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం శ్రీ శ్రీ నగర్ కు చెందిన జాడి రాజమల్లు తాను మంచిర్యాల మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్టిఐ చట్టం ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ



సమర్పించారు. నస్పూర్ మండలం లోని శ్రీరాంనగర్ కు చెందిన ఎర్రం నర్సయ్య, సందవేని మల్లయ్య తమకు జీరో బిల్లు పథకం వర్తింపచేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి విజయ్ సాగర్ తమ నివాస ప్రాంతాలలో పందుల వలన ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన గోదారి లక్ష్మణ్ మండలంలోని నర్వ గ్రామ శివారులోని తమ భూములు రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరిట చూపుతుందని, సమగ్ర విచారణ జరిపి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.



# బస్సు ప్రమాదం నుంచి బయపడ్డ యువకుడు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబరు 3 : చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో సోమవారం జరిగిన బస్సు ప్రమాదంలో తాండూరు మండలం గౌతపూర్‌కు చెందిన బాలప్పొల్ల వినయ్ కుమార్ (30) అనే యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వినయ్‌కుమార్ హైదరాబాద్ సన్ సిటీలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం సెలవుదినం కావడంతో ఇంటికి వెళ్లాడు. సోమవారం విధులకు హాజరయ్యేందుకు ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. డ్రైవర్ వెనుక భాగంలోని ఆరో సీట్లో కూర్చున్నాడు. క్షణాల వ్యవధిలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఆయన.. అప్రమత్తమై కిటికీలోంచి బయటకు దిగినట్లు చెప్పారు. తన ముందు సీట్లో కూర్చున్న ముగ్గురు అక్కాచెల్లెళు ,, పక్కన కూర్చున్న మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు వివరించాడు. యువకుడు ప్రాణాలతో బయటపడటంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబరు 3 : చేవెళ్ల సమీపంలో 19 మందిని కబళించిన రోడ్డు ప్రమాదం పలు కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. ఇద్దరు చిన్నారులకు తల్లిద్రండులను దూరం చేసి అనాథలుగా మార్చింది. ఈ ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన భార్యాభర్తలు బండప్ప, లక్ష్మి మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల ఒంటరిగా మిగిలిపోయారు. తల్లిదండ్రుల మృతితో చిన్నారులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ప్రమాదంలో ఓ బాలుడి తల్లి చనిపోగా తండ్రికి గాయాలయ్యాయి. బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. గచ్చిబౌలిలో చదువుకుంటున్న ఓ యువతి ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వచ్చిందని.. తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రమాదం జరిగిందని కన్నీరు మున్నీరయ్యారు.

# నడుములోతు కంకరలో కూరుకు పోయిన టీచర్

## - హుటాహుటిన నిమ్స్‌కు తరలింపు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబరు 3 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. కంకర లోడు ఒక్కసారిగా బస్సుపై పడిపోవడంతో పలువురు మృతిచెందారు. మరికొందరు కంకర కింద కూరుకుపోయి తీవ్రగాయాలతో నరకయాతన అనుభవించారు. తోల్కట్టలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జయసుధతో పాటు మరికొందరు నడుములోతు కంకరలో ఇరుక్కుని బయటకు రాలేకపోయారు. కేరెల్లి గ్రామానికి చెందిన జయసుధ వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. ఆమెతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులూ అదే బస్సులో రావాల్సింది. వారు బయల్దేరడం ఆలస్యం కావడంతో వేరే బస్సులో వచ్చి ప్రమాదం నుంచి బయటపడ్డారు. జయసుధకు కాళ్లు వాచిపోవడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌కు తరలించారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, నవంబర్ 03 : ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 369 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇళ్ల వివరాలు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 03 : ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 44 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బస్సు ప్రమాద ఘటన క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, నవంబర్ 3 : చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద ఘటన క్షతగాత్రులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏరియా ఆసుపత్రి దగ్గర మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. ఇదొక దురదృష్టకర ఘటన. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాని బాధితులకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం. మృతులకు రూ.7 లక్షల ఎక్స్ గ్రేషియాను అందించనున్నామని అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. మంత్రులు, అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాల్సిందిగా ఆదేశించారు. వాస్తవ పరిస్థితి, ప్రమాదం జరిగిన తీరును మంత్రులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని తెలిపారు. సీఎస్, డీజీపీ మొదలు యావత్తు యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యిందని, నాతో పాటు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు కూడా ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఇప్పటికే మెజిస్ట్రియల్ విచారణకు ఆదేశించడం జరిగిందని, అదే విధంగా శాఖాపరమైన విచారణ కూడా ఆదేశించామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రమాద స్థలానికి వెళ్ళి పరిస్థితిని పర్యవేక్షించారు. చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద ఘటన క్షతగాత్రులను పరామర్శించారు.





# రిటైర్డ్ కార్మికులంటే సింగరేణికెందుకింత నిర్లక్ష్యం

**- లాభాల వాటా, బోనస్ వెంటనే చెల్లించాలి**
**- ఐఎఫ్టీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ డిమాండ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, నవంబర్ 03 : గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్టీయూ) ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం గోదావరిఖనిలోని ఆ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికులకు 2024-‘25 సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా, దీపావళి బోనస్ సింగరేణి యాజమాన్యం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులతోపాటు రిటైర్డ్ కార్మికులకు ఇప్పటివరకు రావలసిన లాభాల వాటా, బోనస్ చెల్లించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. రిటైర్డ్ కార్మికులు తమకు రావలసిన వాటికై ఎదురుచూస్తున్నారనీ, సింగరేణి కార్మిక యూనియన్లు కూడా వారి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి యాజమాన్యంతో చర్చించి ఒక డేట్ పెట్టి, 2024-‘25 సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా, బోనస్ ను నిర్లక్ష్యం చేయకుండా చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్, నాయకులు ఐ.రాజేశం. ఎం.కొమురయ్య, ఎస్.ప్రసాద్, ఎడ్ల రవికుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం అమలు చేయాలి

**- వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్**
**- విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో చీఫ్ ఇంజనీర్‌కు వినతి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, నవంబర్ 3 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు “గృహజ్యోతి పథకం” అమలు చేయాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన “విద్యుత్ వినియోగదారుల దినోత్సవం”లో చీఫ్ ఇంజనీర్ బాలస్వామికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి విద్యుత్ డివిజన్ కార్యాలయంలో పట్టణ ఏఈ, డీఈ కార్యాలయాలకు బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల విద్యుత్ ప్రమాదంతో మృతి చెందిన అసిస్టెంట్ లైన్ మేన్, కాంట్రాక్టు వర్కర్ల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం అన్ని విద్యుత్ శాఖ కార్యాలయాల్లో కొత్త ఫోన్ నెంబర్‌లతో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించే విధంగా చూడాలని కోరారు. భువనగిరి పట్టణంలోని రాంనగర్, పోచమ్మవాడ తదితర ప్రాంతాల్లో అధిక లోడ్ కారణంగా ట్రాన్స్ఫార్మర్ అనేకమార్లు ట్రిప్ అవుతుందని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. భువనగిరి పట్టణంలోని



రాంనగర్ మాంటిస్సోరి పాఠశాల నుండి ఎల్ బి నగర్, హౌసింగ్ బోర్డు వరకు, అలాగే అర్బన్ కాలనీలో మరియు పగిడిపల్లిలో ఇండ్లపై నుండి వెళుతున్న 11 కే వి విద్యుత్ వైర్లను తొలగించాలని, సీతానగర్, ఆనంతారం గ్రామంలో అదనపు విద్యుత్ పోల్స్ వేయాలని కోరుతూ వినియోగదారులు సుమారు పది వరకు వినతి పత్రాలు అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ ఇండ్ల పై వెళుతున్న 11 కేవి విద్యుత్ లైన్లు తొలగించుటకు బడ్జెట్ కొరకు జిల్లా కలెక్టర్ అనుమతి తో కలెక్టర్ ఫండ్స్, లేదా ఎమ్మెల్యే, ఎంపిల సహకారంతో వారి నిధుల నుండి మంజూరు చేయించి తొలగిస్తామన్నారు. రైతులు విద్యుత్ ప్రమాదాల నివారణకు ఐఎస్ఐ విద్యుత్ మోటార్లు వాడాలని, ట్రాన్స్ఫార్మర్ లను ఎత్తులో ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ ను ఆదా చేయాలని కోరారు. ఈ సమావేశంలో వినియోగదారులు మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, నలమాసు వెంకటేష్, రాములు, గీస ఆనంద్, కూరెళ్ళ మల్లేష్, గుర్రాల శ్రీనివాస్, గాదె శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, ఎస్ ఈ సుధీర్ కుమార్, డీఈ వెంకటేశ్వర్లు, టెక్నికల్ డీఈ సుధీర్ కుమార్, ఎస్ ఏ ఓ హరీష్ కుమార్, టెక్నికల్ ఏ ఈ సదయ్య, పట్టణ ఏఈ సాయికుమార్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదం లో మృతి చెందిన విద్యుత్ సిబ్బంది కి మౌనం పాటించి, నివాళులు అర్పించారు.



# ప్రధాన రహదారులపై గుంతలను పూడ్చాలి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, నవంబర్ 3 : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి వివిధ మండలాలకు వెళ్లే రహదారులు గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్నాయని వెంటనే గుంతల మయమైన రహదారులలో గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి లో అదనపు కలెక్టర్ భాస్కర రావుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి రామన్నపేటకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి రాత్రి సమయాలలో వర్షం పడ్డ సమయంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు అంగవైకల్యం పొందిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. ప్రధానంగా భువనగిరి నుండి రామన్నపేట మీదుగా చిట్యాల నల్లగొండ జిల్లాకు భారీ వాహనాలు ప్రయాణం చేస్తుంటాయని అలాంటి రోడ్డు గుంతల మయంగా మారడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా కేంద్రం నుండి జగదేవపూర్ వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని ఆక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోయారని దీనిపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. దుర్మార్గమైన పరిస్థితి జిల్లా కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యిందని అధికారులు వెళ్లే రహదారి ఈ రకంగా ఉంటే కనీసం పట్టించుకునే నాధుడు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి ఇతర మండలాలకు గ్రామాలకు వెళ్లే గుంతల మయంగా మారిన రహదారులను గుంతలను పూడ్చి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు పాల్గొన్నారు.

# అర్జీవన్ జిఎం కార్యాలయంలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంపు

**- జి.ఎం. డి.లలిత్ కుమార్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), నవంబర్ 3 : పదవి విరమణ పొందిన ఉద్యోగుల సౌకర్యార్థం పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంపు ను ఏర్పాటు చేశామని ఆర్జీవన్ జిఎం కార్యాలయం లో ఏర్పాటు చేశామని ఆర్జీవన్ జిఎం. డీ. లలిత్ కుమార్ తెలిపారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అర్జీ వన్ ఏరియా జి. ఎం. కార్యాలయం ఆవరణలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంప్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సి.యం.పి.యఫ్ కమిషనర్ పచౌరి, అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్,ఆర్జీవన్ జి.ఎం. లలిత్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భముగా జి. ఎం. మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షనర్స్ ఇంతకు ముందు లైవ్ సర్టిఫికెట్ ని ప్రతి సంవత్సరం సమర్పించాలన్నారు దీనిని మరింతగా సులభతరం చేయాలని ఉద్దేశంతోనే అటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం సి.యం.పి.యఫ్ ఆర్గ నైజేషన్ ఆర్జీ వన్ ఏరియా ఈ రెండు సంయుక్తంగా కలిసి ఈ పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంప్ ని పెట్టడం జరిగిందన్నారు.ఈ క్యాంపు ఆర్జీ వన్ ఏరియా జి. ఎం ఆఫీస్ లో రెండు రోజులపాటు ఉంటుందన్నారు ఇందులో భాగంగా రిటైర్ అయిన వాళ్ళకు ఇబ్బంది కాకూడదునే ఉద్దేశంతో లైవ్ సర్టిఫికెట్ అనేది మొబైల్ ద్వారా ఓమంగ్ అనే మొబైల్ యాప్ ద్వారా



చేసుకొనుటకు అవకశం కలదన్నారు ఇది కొందరికి చేసుకోలేని వాళ్ళు చదువులేని వారి కోసం ఇక్కడ ప్రత్యేకంగా సి.యం.పి.యఫ్ క్యాంప్ పెట్టడం జరిగిందన్నారు దిని తరువాత కూడా ఇంకొక్క పదిహేను రోజులపాటు దీనిని కొనసాగిస్తామన్నారు. అర్జీవన్ ఏరియా సంబంధించిన వాళ్ళు, ఇంకా ఎవరైనా రిటైర్ అయిన వాళ్ళు ఇక్కడ అర్జీ వన్ జి. ఎం ఆఫీస్ కి వచ్చి ఇక్కడ హెల్ప్ డెస్క్ నందు డిజిటల్ లైవ్ సెర్టిఫికేట్ కోసం ఇచ్చిన సదావకాశం సద్వేదేనియోగించుకోవాలన్నారు. ఈ రెండు రోజులు కాక మరొక్క 15 రోజుల పాటు ఈ సదావకాశాన్ని కొనసాగిస్తున్నామన్నారు, రిటైర్ అయిన వాళ్ళు అందరు ఇక్కడికి వచ్చేసి వారు ఈ సదుపాయాన్ని తప్పకుండ ఉపయోగించుకోవాలని జి. ఎం. కోరారు.ఈ కార్యక్రమంలో సి.యం.పి.యఫ్ కమిషనర్ పచౌరి. అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, యస్ ఓ టు జియం చంద్రశేఖర్, పర్సనల్ అధికారులు శివ నారాయణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, వీరా రెడ్డి, పించనర్స్ రిటైర్ అయిన అసోసియేషన్ వివి చారి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం

**- ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు ఆరోపణ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కోల్‌సిటి (గోదావరిఖని), నవంబర్ 3 : యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు ఆరోపించారు. సోమవారం ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించి ఈ ఘటన కు యాజమాన్యం బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. ఆదివారం రాత్రి జెఎన్‌టియు మంథని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అంకతి సంతోష్ అనే ఓసిపీ వన్ సిఎచ్‌పి కార్మికుడు మృతి చెందడం జరిగిందని ఆయన అన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఒక కార్మికున్ని కోల్పోవడం జరిగిందని, దీంతో అతని కుటుంబం చిన్నాభిన్నమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలల క్రితం ఆర్జీ త్రీ జిఎం కమిటీ సమావేశంలో కొత్త రోడ్డు వేయాలని డిమాండ్ పెట్టడం జరిగిందని, కొత్త రోడ్డు వేసే వరకు రోడ్డుపై ఉన్నటువంటి గుంతలను సిమెంటుతో గాని తారుతో గాని పూడ్చాలని యాజమాన్యం కు చెప్పడం జరిగిందని, యాజమాన్యం పట్టించుకోకపోవడం వలన ఈ సంఘటన జరిగిందని, దీనికి పూర్తి బాధ్యత ఆర్.జి.3 యాజమాన్యం వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 3 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి 68 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 56, ఎంప్లాయిమెంట్ 3, జిల్లా పంచాయతీ 2,ఇరిగేషన్ 2, ఎక్సైజ్, బీసీ వెల్ఫేర్, జిల్లా సంక్షేమ శాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి , సర్వే ల్యాండ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ మండల స్పెషల్ అధికారులతో సమీక్షిస్తూ...ధాన్యం కొనుగోలుకేంద్రాలనుమండల స్పెషల్ అధికారులు క్షేత్రస్థాయిలో కేంద్రాల ను తనిఖీ చేసి రైతులకు ఏ ఇబ్బంది లేకుండాచూడాలన్నారు. కేంద్రాలలో ధాన్యం తేమశాతం వచ్చిన వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, లారీల కొరత లేకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం మిషన్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని తరచూ పరిశీలించాలన్నారు. మండల ప్రత్యేక్ర అధికారులు క్షేత్రస్థాయిలో తరచూ పర్యటించాలని ఆదేశించారు.విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బడిబాట కార్యక్రమంలో బాగంగా మండల స్పెషల్ ఆఫీసర్స్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక ఫోకస్ పెట్టి,వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మండల స్పెషల్ అధికారులు సూచన చేస్తూ లబ్ధిదారులు వివిధ దశలో ఇళ్ల నిర్మాణం పనులు పూర్తిచేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సాధ్యమైనంత వరకు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌ఓ జయమ్మ, డిప్యూటీ కలెక్టర్, జడ్పీ సీఈవో శోభారాణి, డిఆర్డిఏ పి.డి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, నవంబర్ 03 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం రోజు పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం, ఎల్లాపూర్, యూసుఫ్ పేట, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. తాలు లేకుండా,ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం దాటకుండా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తూకంలో పారదర్శకత వహించాలన్నారు.అనంతరం మండల పరిధిలోని మల్లంపేటకు చెందిన నరేందర్ రెడ్డి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆకుల శ్రీనివాస్, ఎల్.నరేందర్ గౌడ్, పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కమిషన్ ల మీదున్న శ్రద్ధ, కర్షకులపై లేదు

**- రైతు ప్రభుత్వం అంటూనే రైతుల పొట్ట కొడుతోంది**
**- 420 హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం**
**- తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి**
**- జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, నవంబర్ 03 : జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లిలో ఐకేపి కొనుగోలు కేంద్రంను జెడ్పి తొలి చైర్ పర్సన్ వసంత సురేష్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పేరుకే ప్రారంభించడం జరిగిందని ధ్వజమెత్తారు. అరుగాలం శ్రమించి పండించిన పంట మొలకలు వచ్చిన కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ ప్రభుత్వం అని విమర్శించారు. రైతు సంక్షేమం కాంక్షిస్తామన్నా కాంగ్రెస్ నేతలు, ప్రభుత్వం మాటలు నీటి మూటలయ్యాయని అన్నారు. రైతులకు సరిగా రుణమాఫీ చెయ్యలేదని, రైతు బంధు ఇవ్వలేదని అన్నారు. ఇస్తామన్న బోనస్ ను సైతం ఇప్పటికి రైతులకు అందించలేదని పేర్కొన్నారు. అన్నం పెట్టిన రైతులే%అ%అధికారాన్ని కులగొట్టే పరిస్థితి ఏర్పడిందని, రైతు గోసను ప్రభుత్వంకు, అధికారులకు వివరించేందుకే కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన సందర్శిస్తున్నామని తెలిపారు. నీళ్లు, కరెంట్ ఇచ్చి పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసిన నాయకుడు



కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ధాన్యం కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి కమిషన్ ల మీదున్న శ్రద్ధ, కర్షకులపై లేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్ళు చేరిపివెయ్యడం ఎవరి తరం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామి ఒక్కటీ నెరవేర్చలేదని, 420 హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదన్నారు. ప్రజల కడుపు నింపే రైతుల కడుపు కొట్టకుండా వాళ్ళకైనా అండగా నిలవాలని కోరుతున్నామన్నారు. ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానీ చోట ప్రారంభం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్, జక్కుల తిరుపతి, నాయకులు లింగన్న, బద్దం రాజేశ్వర్ రెడ్డి, సాగర్, మల్లేష్, నల్లాల శంకర్, దాసరి నాగేష్ గౌడ్, రాజా, కొమురయ్య, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాలక్ష్యం
సంపాదకీయం

# జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్‌ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మా ర్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్‌ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయిం చారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడం పైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతు కమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్‌ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నడదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పు కునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్‌ఎస్ నేతలు ప్రచారం చేసుకుం టున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప





# తెలంగాణలో మరో బి.సి వేదిక ఆవిర్భావం

## - త్యాగధనుల ఐక్యతతో ప్రజాస్వామ్య బిసి ఉద్యమ వేదిక ఆవిర్భావం
## - హనుమకొండ సదస్సుతో బిసి ఉద్యమానికి మలుపు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హనుమకొండ, నవంబర్ 3 : తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగపూరిత పోరాటాలు చేసిన వారు దగాపడ్డ బి.సి. ప్రజల విముక్తి కోసం పోరాటం చేయాల్సిన చారిత్రిక అవసరం ఏర్పడిందని దానిలో భాగంగానే ప్రజాస్వామ్య బి.సి ఉద్యమ వేదిక ఆవిర్భావం చేశామని ఆ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గాలీబు అమరేందర్ తెలిపారు. హనుమకొండ జిల్లా కేంద్రం బీమారంలో సోమవారం జరిగిన త్యాగధనుల సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. బి.సి ఉద్యమం కీలక దశకు చేరుకుంటున్న సందర్భంలో రాజ్యాదికార లక్ష్యం చేరుకోవడానికి జరిగే ఉద్యమాలు మూస ధోరణితో నడుస్తున్న తరుణంలో గత 40 ఏండ్లుగా వివిధ ప్రగతిశీల పోరాటాల్లో కీలకంగా పనిచేసిన వారి నాయకత్వంలో ప్రజాస్వామ్య బి.సి ఉద్యమ వేదిక ఆవిర్భావం చేసినట్లు అమరేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రగతిశీలవాధులతో ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన సమావేశంలో భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో బి.సి ల స్థితిగతులు, రాజకీయ వాటా, రాజ్యాధికారం గురించి నాయకులు మాట్లాడారు. కాకా కలేల్కర్ నుండి కామారెడ్డి వరకు 70 ఏండ్లుగా బి.సి ల రిజర్వేషన్లకు, వాటాకు ఆధిపత్య వర్గాల రాజకీయ పార్టీలు ద్రోహం చేస్తూనే ఉన్నాయని అన్నారు. 60 శాతం జనాభా కలిగి దేశంలో మెజార్టీ ప్రజలైన బి.సి లు ఓట్లేసి ఆధిపత్య పార్టీలకు అధికారం ఇవ్వడమేంటి అడుక్కోవడమెందుకని, చైతన్య రాహిత్యం, అవగాహన లేమి, ఐక్యత లేకపోవడం వల్లనే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాజ్యాధికారం లేక, రాజ్యాంగ హక్కులు లేక గత 75 ఏండ్లుగా అణచివేతకు, దోపిడీకి గురైన బి.సి సమాజ హక్కుల కోసం జరిగే పోరాటంలో ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న డొల్ల బి.సి ఉద్యమాలను గాడిలో పెట్టడమే కాకుండా బి.సి రిజర్వేషన్ల సాధనకు పార్లమెంటులో చట్టం చేసే వరకు త్యాగపూరిత పోరాటాలు చేస్తామని ప్రకటించారు. బి.సి రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల కుట్రలను ప్రజలకు వివరించడానికి గ్రామ గ్రామాన పర్యటనలు చేస్తామని ప్రకటించారు. ప్రజా పోరాటాలకు కేంద్రమైన ఓరుగల్లు నుండే ప్రజాస్వామ్య బి.సి ఉద్యమాన్ని మొదలు పెట్టి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బంధగి, సర్దార్ సర్వాయి పాపన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, మారోజు వీరన్న లాంటి వీరుల స్ఫూర్తితో తెలంగాణతో పాటు భారతదేశ వ్యాప్తంగా సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బి.సి వాటా సాధిస్తామని నినదించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగు ప్రధాన స్థంబాలు అవినీతిమయమై ప్రజలను విపరీతంగా దోపిడీ చేస్తున్న నేటి తరుణంలో సామాజికన్యాయం, ప్రజాస్వామ్య రక్షణ కోసం జరిగే పోరాటంలో విద్యావంతులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, హిందూ బి.సి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, కన్వీనర్ సోమ రామమూర్తి, బి.సి రైటర్స్ వింగ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, బి.సి యునైటెడ్ ఫ్రంట్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వాసు కె యాదవ్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, నాయకులు అమర్, బీమోజు సదానందం, జగన్నాథం, బెల్లి చంద్రశేఖర్, రేల విజయ్, కర్ణాటక సమ్మయ్య, శంకరన్న, చాపర్తి కుమార్ గాడ్గే, రాసమల్ల లక్ష్మణ్ ఎరుకల రాజన్న, ముంజాల బిక్షపతి, సిద్ధిరాజ్ యాదవ్, కొంగర నరహరి, స్వరూప, రమేష్ యాదవ్, తాడిశెట్టి క్రాంతికుమార్, సూరం నిరంజన్, దిడ్డి ధనలక్ష్మి, గొల్లపల్లి వీరస్వామి, ఐతం నగేష్, అడ్లూరి పద్మ, పి రాజకుమారి, జి.సరిత, బి.జయ, సింగారపు అరుణ, బైరబోయిన ఐలయ్య, రమేష్, చంద్రగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్య బి.సి ఉద్యమ వేదిక కమిటీ ఎన్నిక

ప్రజాస్వామ్య బి.సి ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ గా గాలీబు అమరేందర్, రాష్ట్ర కో కన్వీనర్లుగా బీమోజు సదానందం (హుజూరాబాద్), వేముల రమేష్ (సిరిసిల్ల), సకినాల అమర్ (వేములవాడ), వెలుగు వనిత (సూర్యాపేట), వాసు కె.యాదవ్ (హైదరాబాద్), కర్ణాటక సమ్మయ్య (భూపాలపల్లి)లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నుకున్న అమరేందర్ మాట్లాడుతూ త్వరలో తెలంగాణ రాష్ట్రం మొత్తం పర్యటించి బి.సి చైతన్య సమావేశాలు నిర్వహించి కమిటీల నిర్మాణం చేస్తామని, రాష్ట్ర కమిటీని విస్తరిస్తామని, వేదిక నిర్మాణంలో అన్ని బి.సి కులాలకు ప్రాతినిధ్యం కల్పించి ప్రజాస్వామ్యానికి ప్రతీకగా బి.సి ఉద్యమ వేదికను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. యువత, మహిళలను లక్ష్యంగా చేసుకొని కొనసాగే చైతన్య కార్యక్రమాల్లో, నిర్మాణంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగపూరిత పోరాటాలు చేసిన త్యాగధనులు నిశబ్దంగా ఉంటే సమాజానికి నష్టం జరుగుతుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు బి.సి రిజర్వేషన్ల కోసం పోరాటంలో ముందుండి బి.సి వాటా, హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 3 : అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులకు 30వేలు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలం తొక్కాపురం గ్రామంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ను బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం నరసయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరిగిందని దీనిని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని బేషరతుగా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతులకు బోనస్‌గా ఇస్తానన్న 500 రూపాయలు వెంటనే చెల్లించాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, చంద మహేందర్, మండల ఇంచార్జ్ జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, ఫకీర్ రాజేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, కిసాన్



మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, మట్ట ఆంజనేయులు గౌడ్, కొత్తపెల్లి చంద్రశేఖర్, భువనగిరి సిద్దు గౌడ్, బబ్బూరి శంకర్ గౌడ్,బూత్ అధ్యక్షులు ఎలకొండ రాజశేఖర్ రెడ్డి, రత్నపురం శ్రీకాంత్, సీనియర్ మండల నాయకులు, వల్లపు సతీష్, ఎలకొండ సుధాకర్ రెడ్డి,వల్లపు సురేష్, రసాల పుల్లయ్య, కంటం రాజమోహన్, కంటం నరేష్, కోలా శివ, దుర్గ, పిట్టల కిరణ్, రసాల సత్యనారాయణ, పొట్ట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. లక్ష్యంగా చేసుకొని కొనసాగే చైతన్య కార్యక్రమాల్లో, నిర్మాణంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగపూరిత పోరాటాలు చేసిన త్యాగధనులు నిశబ్దంగా ఉంటే సమాజానికి నష్టం జరుగుతుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్య మంలో కీలకపాత్ర పోషించిన ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు బి.సి రిజర్వేషన్ల కోసం పోరాటంలో ముందుండి బిసి వాటా, హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్ లు విడుదల చేయాలి

## - శ్రీ నవ భారత్ డిగ్రీ కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, నవంబర్ 3 : పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం భువన గిరి పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులు బహిష్కరించి కళాశాల ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్‌లు విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైయివేట్ ఉన్నత విద్య సంస్థల సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు నేటి నుంచి తమ కళాశాలలను మూసివేయడం జరుగుతుందన్నారు. బకాయిలు విడుదల చేసే దాక బంద్ విరమించేది లేదని తెలిపారు. గత రెండేళ్ల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డిని కలిసి ఎన్నో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యక్షంగా కలిసి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ల బకాయిలు విడుదల చేయాలని కోరిన ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ విద్యార్థుల పెండింగ్ రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు అంచెలంచెలుగా వాయిదాల ప్రకారం మొత్తం చెల్లించడం జరుగు తుందని హామీ ఇచ్చారు.కానీ నేటి వరకు స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు.ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుతల వారీగా విడుదల చేస్తామని ఈ నాటికి కూడా చెల్లించ లేదన్నారు. గతంలో తాము కళాశాలలను బంద్




చేసినప్పుడు ప్రభుత్వం యాజమాన్యాన్ని చర్చలకు ఆహ్వానించింది. ఆ చర్చల్లో ప్రభుత్వం మొత్తం 10వేల కోట్ల రూపాయల బకాయిలు ఉండగా వాటిలో రెండు విడతల్లో రూ.1200 కోట్ల చెల్లింపుకు అంగీకరించింది. మొదటి విడతగా దసరాకు రూ.600 కోట్లు తక్షణమే విడుదల చేస్తామని, మిగిలిన మొత్తాన్ని దీపావళి నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చింది.కానీ నేటికీ కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగిందన్నారు. విధిలేని పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రైయివేట్ కాలేజీల యాజమాన్యాలు మరోసారి బంద్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైయివేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు తెరిచే ప్రసక్తే లేదని, 3 నుంచి నిరవధిక బందుకు పిలుపునిచ్చామని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమ ఆందోళనకు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్లైష్, మహిళా అధ్యాపకులు పద్మ, స్పందన, ధరణి, ప్రనన్న, మౌనిక, అంబికా, పరిపూర్ణ, దీపిక, కల్పన, అధ్యాపకులు రమేష్, శ్రీధర్, సంతోష్, క్రాంతి, సునిల్, రఫీ, శ్రీకాంత్,శ్రవణ్, వెంకటేష్, మాజిద్, మనోహర్, నరేందర్, ఫూల్ చంద్, బాలకృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు

## - సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్
## - పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

వాషింగ్టన్, నవంబర్ 3 : మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగం గానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చే యొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయు ధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వా యుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించ నున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయిం చుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటు న్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

# చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

## - తైవాన్‌పై దాడి చేస్తే పరిణామాలు తీవ్రం
## - హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

వాషింగ్టన్, నవంబర్ 3 : ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటిం చారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షు డు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.



# రాష్ట్ర జనాభాలో రెండవ స్థానంలో ఉన్న యాదవులకు ప్రాధాన్యత దక్కేవరకు పోరాడతాం

## - యాదవ సంఘం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, నవంబర్ 03 : అత్యధిక జనాభా ఉన్న కులాల్లో తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులను ప్రభుత్వాలు, పార్టీలు గుర్తించి సమాన హక్కులు అవకాశాలు, ప్రాధాన్యత కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌లో సోమవారం గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని స్థానిక యాదవ సంఘ భవనలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు మోతుకు మహేష్ యాదవ్, ఎక్కల్ దేవి మధు యాదవ్, జుర్రు శ్రీనివాస్ యాదవ్, లాలీ చావుల రాంచరణ్ యాదవ్‌లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని, సభ్యత్వ నమోదుతో పాటు సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం లక్ష్మి పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 60 మంది సభ్యత్వం తీసుకోగా, వారికి జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి పూర్ గ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు అత్తిని లింగన్న యాదవ్, కేతవేణి వెంకన్న అత్తిని మల్లేష్, సెకుట భుమయ్య, ఆధరవేణి రామన్న, ఎక్కల్ దేవి మోహన్, కుంటయ్యా, గంగరాజాం, మానుక రమణ, రామక్క, జల, ఈరవ్వ, మోహినవ్వ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థినుల చదువుకు దాతల చేయూత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



గోదావరిఖని టౌన్, నవంబర్ 03 : తండ్రిని కోల్పోయిన విద్యార్థినుల చదువుకు ఆటంకం కలుగకుండా ఆర్థిక చేయూతనందించడానికి ముందుకొచ్చారు మానవతా హృదయులు. వారికి అండగా నిలిచింది నీడ స్వచ్ఛంద సంస్థ. వివరాల్లోకి వెళితే.. గోదావరి ఖని కళ్యాణ్ నగర్‌కు చెందిన తాడూరి శ్రీనివాస్ గౌడ్ ఐదు నెలల క్రితం మృతి చెందగా, ఆయన భార్య భవిత, ఇద్దరు కుమార్తెలు సమన్విత, అవంతిక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమన్విత, అవంతిక స్థానిక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. పిల్లల స్కూల్ ఫీజులు కూడా చెల్లించలేని ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ గౌడ్ విషయాన్ని ఆస్ట్రేలియాలోనున్న ఎన్ఆర్ఐ అలుగుబెల్లి వేణుగోపాల్ దృష్టికి తీసుకు వెళ్ళారు. స్పందించిన వేణుగోపాల్, ఆయన మిత్రుడు పులి ధీరజ్ వారి చదువుకు ఫీజు విరాళంగా అందించారు. పిల్లల చదువు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా వారి తరపున నీడ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ గౌడ్ ఇద్దరు పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించి, రశీదులను కుటుంబానికి అందజేశారు. పిల్లల చదువుకు సహకరించిన వేణుగోపాల్, ధీరజ్‌కు నీడ సంస్థ, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ తదితరులున్నారు.

# జిల్లాలో సోయాబీన్ కొనుగోలు సజావుగా కొనసాగుతోంది

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్ నవంబర్ 03 : జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగు తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, రైతులకు టోకెన్లు జారీ చేయడం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైందని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్య క్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముధోల్, బోరేగావ్ (ముధోల్ మండలం), బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడు తున్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ విజయోత్సవ సంబరాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, నవంబర్ 03 : ముంబైలో ఆదివారం జరిగిన ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్–2025 ఫైనల్ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు నిర్వహిం చారు. విద్యార్థులతో కలిసి సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ భారత జట్టు విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కళాశాల ప్రాంగణం 'జై హింద్, భారత్ మాతాకి జై, టీమ్ ఇండియా జిందాబాద్' నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ భారత మహిళా జట్టు ప్రదర్శన దేశానికే గర్వకారణమన్నారు. ఈ విజయం కేవలం ఒక క్రీడా విజయం మాత్రమే కాదని, ప్రతి మహిళలో ఉన్న ప్రతి భకు ప్రతీక అన్నారు. సాహసంతో, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా మహిళలు అగ్రస్థానంలో నిలవగలరని ఈ విజయం నిరూపించిందని అన్నారు. మహిళా సాధికారతకు క్రీడలు గొప్ప వేదికగా ఉంటాయని, యువతీ యువకులు తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యారులకు స్వీట్లు పంపిణీ చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, జక్కుల పద్మ, జక్కని బాల కిషన్, శిలారపు కళ్యాణ్, ఉమర్, మంత్రి సురేష్, కళా శాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

## - అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై చర్యలు
## - రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
## - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), నవంబర్ 3 : సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామన్నారు.మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు నవంబర్ 1 నుండి డిసెంబర్ 1 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే, డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు**

చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు నవంబర్ 1 నుండి డిసెంబర్ 1వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**సిటీ పోలీస్ యాక్ట్ అమలు :** 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది నవంబర్ 1 నుండి డిసెంబర్ 1 వరకు ఆమలులో వుంటుందని పోలీస్ కమీషనర్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు



# మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేయాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, నవంబర్ 3 : వనపర్తి, జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు. స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు. గంజాయి సాగు పై వ్యవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల శిక్షణ పొందిన పోలీస్ శునకాల ద్వారా మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలన్నారు. కల్లు లో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్, నవంబర్ 03 : రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%జజ×%) ద్వారా క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు. పంటను బాగా ఆరబెట్టుకొని తెస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. తేమశాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని భరోసా ఇచ్చారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్స్, 17 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తేమశాతం విషయంలో అధికారులు సడలింపు ఇవ్వాలని ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పత్తిని వీలైనంతగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులందరికీ మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదనంతరం మార్కెట్ యార్డులో కలెక్టర్, శాసనసభ్యులు సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించారు. ప్రతి గింజ సోయా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. దశలవారీగా టోకెన్లు జారీ చేసి పంటలన్నింటినీ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్ అహ్మద్ సిద్ధిఖీ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సదస్సు విజయవంతం

## ఎస్ఈ నారాయణ నాయక్


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, నవంబర్ 03 : మెదక్ జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం నిర్వహించిన విద్యుత్తు వినియోగదారుల సదస్సుకు మంచి స్పందన లభించిందని, ఈ విషయంలో వినియోగదారుల సమస్యలన్నింటినీ పరిష్కరించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) నారాయణ నాయక్ అన్నారు.విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఎస్ఈ కార్యాలయంతో పాటు డివిజనల్ ఇంజనీర్, సబ్ డివిజనల్ కార్యాలయాల్లో నిర్వహించిన సదస్సులో జిల్లా వ్యాప్తంగా 102 ఫిర్యాదులు, అర్జీలను స్వీకరించినట్లు ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా మెదక్ డివిజన్ పరిధిలో 16, సబ్ డివిజన్ పరిధిలో 28, పాపన్నపేటలో 20, తూప్రాన్‌లో 23, రామాయంపేటలో 15 సంబంధిత అధికారులు తీసుకొని అందుకు తగిన పరిష్కారాన్ని వినియోగదారులకు సూచించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా ఇళ్ళపై విద్యుత్తు తీగలు ఉండటం, కేటగిరీల్లో మార్పులు, విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉం డటంతో పాటు విద్యుత్తు తీగలను మార్చాలని, మీటర్ రీడింగ్ తప్పుగా బిల్లులు వస్తున్నాయని, మీటర్లు కాలిపోయాయని ఫిర్యాదులు వచ్చాయని ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు. అలాగే ప్రభుత్వం నాయిబ్రాహ్మణులు, రజకులకు ఉచితంగా అందచేస్తున్న విద్యుత్తు విషయంలో సైతం ఫిర్యాదులు తీసుకున్నామని వివరించారు.విద్యుత్తు వినియోగదారుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులలో 15 ఫిర్యాదులను వెంటనే తమ సిబ్బంది పరిష్కరించారని తెలిపారు. మిగిలిన ఆర్జీలు, ఫిర్యాదులు,సమస్యలను సైతం త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈవిషయంలో విద్యుత్తు వినియోగదారులు సదస్సును వినియోగించుకోవడం జరిగిందని, మున్ముందు రోజుల్లో సైతం వినియోగదారుల సౌకర్యం కోసం వారి సమస్యలను పరిష్కరించేందుకు సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ఎస్ఈ పేర్కొన్నారు. జిల్లాలో గృహావసర విద్యుత్తుతో పాటు రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తును అందించేందుకు తమ శాఖ అధికారులు,సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో మెదక్ ఇంఛార్జి డీఈ శ్రీనివాస్ విజయ్, ఏడీఈ మోహన్ బాబు, ఎమ్ఆర్‌టీ డీఈ సోమేశ్వరరావు, విజిలెన్స్ డీఈ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ టౌన్ ఏఈ నవీన్, మెదక్ రూరల్ ఏఈ రాజ్‌కుమార్, చిన్నశంకరంపేట ఏఈ, సంబంధిత శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, నవంబర్ 3 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిర్పూర్ టి మండల కేంద్రంలోని అహ్మద్ నగర్ వాసులు తమ కాలనీకి 3 నెలలుగా త్రాగునీరు రావడం లేదని, నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామానికి చెందిన చౌహాన్ అశ్విని తన భర్త మరణించినందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామానికి చెందిన దుర్గం శంకర్ తాను సాగు చేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన దుర్గం శ్యామ్ రావు మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన అజ్మీరా రేణుక తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన అజ్మీర అమృతభాయి తనకు వ్యవసాయ రుణం పునరుద్ధరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన నేర్పల్లి పోషం తాను సాగు చేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లా పి వి టి జి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రధాన మంత్రి జన్ మన్ పథకం క్రింద జిల్లాలోని పి వి టి జి లకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. వాంకిడి మండలం పిప్పర్ గొంది గ్రామానికి చెందిన రాథోడ్ గులాబ్ తాను మాజీ నక్సలైట్ అని, లొంగిపోయానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో మల్లి బాబు యాదవ్

## - మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కోరంతో కలిసి ఎన్నికల ప్రచారం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఇల్లెందు, నవంబర్ 3 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రచారానికి కేవలం 9 రోజులు మాత్రమే ఉన్నందున అధికార ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం జిల్లా నుండి అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ రేహమత్ నగర్, ఇందిరానగర్ కృష్ణానగర్ యూసఫ్ గూడ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, యాదవ సంఘ%శీ% నాయకులు పాల్గొన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, సానుభూతితో ఓట్లు వేయడం



వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని, స్థానికతకు అభివృద్ధికి ఓటు వేయాలని పొంగులేటి, కోరం ఓటర్లను అభ్యర్థించారు. రాజకీయాలు పార్టీలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్, జానీ బాయ్, బడే సాబ్, బార్ల బాబురావు కొప్పుల శ్రీనివాసరావు, పుట్టా ఉపేందర్, చిన్న వెంకటరమణ, పల్లెబోయిన శ్రీనివాస్, శేఖర్, వరదబోయిన నరసింహారావు, ప్రతాప్, సాయి యాదవ్, చిలకల రామకృష్ణ,దేగల రాజు, చిలకల వెంకటేశ్వర్లు, పద్మా యాదవ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక శిక్షణ విజయవంతం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



పాల్వంచ, నవంబర్ 3: భద్రాద్రి -కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కెటిపియస్ ఎంప్లాయిస్ కాలనీలో గల యోగ విజ్ఞాన కేంద్రంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ పై ప్రత్యేక శిక్షణ తరగతులను ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక ట్రైనర్ అరవింద్ గోయల్ చే నిర్వహించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 సోమవారం వరకు వారం రోజులపాటు జరిగింది. పాల్వంచ పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాల నుండి సుమారు 30 మందికి పైగా ఉద్యోగస్తులు, విద్యార్థులు ఈ శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు ఉత్సవాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక ట్రైనర్ అరవింద్ గోయల్ ప్రసంగిస్తూ, నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురి అవుతూ ఉన్నారని, ఇది చాలా అత్యవసరమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ లోని ప్రత్యేక శిక్షణ అని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉంటూ వారు జీవితంలో ముందుకు పోవడానికి ఇది మంచి సదవకాశమని తెలిపారు. శరీరంలోని అనేక రుగ్మతలను దూరంగా చేసుకొని మంచి జీవితాన్ని మంచి నడవడికను కొనసాగించడానికి విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, ఇతర రంగాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి చాలా ఉపయోగకరమైనటువంటి కార్యక్రమమని పాల్వంచ, కొత్తగూడెంలో ఉన్నటువంటి ప్రజలు భవిష్యత్తులో నిర్వహించబోయే ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక శిక్షణ తరగతులలో చేరాలని ఆయన కోరారు. యోగ విజ్ఞాన కేంద్రంలోని మరొక ప్రత్యేక యోగా గురువు పట్టాభి రామారావు మాట్లాడుతూ ఈ యోగా కార్యక్రమాలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ అనేది జీవితంలో ప్రతి ఒక్కరి ఆయుష్షుని పెంచుకొనటానికి మరియు జ్ఞాపకశక్తిని పెంచుకొనడానికి ఉపయోగపడుతుందని మరియు వివిధ వయసుల వారికి రకరకాల ప్రత్యేక కోర్సులు ఉన్నాయని, ఐదు సంవత్సరాల వయసు నుండి అత్యధిక వయసు వరకు ప్రతి ఒక్కరు కూడా దీనిలో చేరటానికి అవకాశం ఉన్నదని కనుక భవిష్యత్తులో జరగబోయే ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక కోర్సులలో చేరాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగస్తులు, విద్యార్థులు, టీచర్లు, లెక్చరర్లు ఈ వారం రోజులు పాటు పాల్గొని ప్రత్యేకమైనటువంటి శిక్షణను ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో తీసుకున్నారు.




# నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షేటిపేట, నవంబర్ 03 : నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లిలో గల వెంకటేశ్వర కాటన్ మిల్ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబోద్దీన్, సి. సి. ఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సిసిఐ కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల లోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

## పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, నవంబర్ 3 : జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ/ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్లతోఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు అందించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలిపారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమే

## - గుర్తింపు కార్మిక సంఘం స్పష్టికరణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఇల్లందు, నవంబర్ 3 : సింగరేణి కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్ లలో యాజమాన్యం అంగీకరించిన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు స్పష్టం చేశారు. భద్రాద్రి జిల్లా ఇల్లెందులోని విఠల్ రావు భవనంలో సోమవారం ఏఐటియుసి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కె.సారయ్య, నజీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో 2014 నుండి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదని, రాజకీయ జోక్యం తోనే కార్మికులకు సంబంధించిన ప్రకటనలు చేసేవారన్నారు. 2023లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం వివిధ స్థాయిల్లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో యూనియన్ పెట్టిన కార్మికుల సమస్యల్లో కొన్ని యాజమాన్యం పరిష్కరించినప్పటికినీ, అమలు పరచడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. ముఖ్యంగా కార్మికుల సొంతింటి పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి దానికి కమిటీ వేసి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. కోల్ ఇండియా మాదిరిగానే అలవెన్సుల పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తే, లాభాల్లో వాటా కోల్ ఇండియాలో లేదు ఇక్కడ ఇస్తున్నామనే ఉద్దేశ్యంతో సింగరేణి యాజమాన్యం దాటవేత ధోరణిని అవలంబిస్తున్నడని ఆయన ఆరోపించారు. వెంటనే అలవెన్సులపై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం సింగరేణిలో మెడికల్ బోర్డు సమస్య తీవ్రంగా ఉందని, తొమ్మిది నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. చాలా మంది అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికులు మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్నారని, మెడికల్ ఇన్వాలిడేషన్ ఐతే వారి పిల్లలకు ఉద్యోగాల పెట్టించేందుకు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే యాజమాన్యం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ ఫిట్ ఐన దాదాపు 300 పై చిలుకు డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు ఏండ్లు గడిచినా ఇంత వరకు ఇవ్వలేదని, ఇవ్వాలని అడుగుతె రాష్ట్ర ప్రభుత్వం తో ఇప్పిస్తామని అంటూ నాన్చివేత ధోరణి ని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు, వెంటనే వారికి నియామక పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని వికె కోల్ మైన్, జేకే ఎక్స్టెన్షన్ ఓసి లను పర్మనెంట్ ఉద్యోగుల




తోనే నడపాలని, అదేవిధంగా మారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో డిస్మిస్ ఐన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఉద్యోగావకాశం కల్పించాలని, డిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్ ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల ఆరున అన్ని గనులు, డిపార్ట్ మెంట్లలో మెమోరాండాలు నిరసన, ధర్నా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎనిమిదిన జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. 8 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లను కలవడం జరుగుతుందని, సమస్యలను వారికి వివరించి పరిష్కరించకుంటే కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి సమ్మెకు పిలుపు నివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, బానోత్ బాలాజీ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, వీరస్వామి, యుగేందర్, రంజిత్ కుమార్, దాట్ల శ్రీకాంత్, సురేష్, తిరుపతి, బట్టు రవి, మంచాల వేంకటేశ్వర్లు, వడ్లశ్రీనివాస్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు చెల్లించకుంటే పనులు నిలిపివేస్తాం

## - బిల్డర్ అసోసియేషన్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చైర్మన్ రామారావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, నవంబర్ 3 : కాంట్రాక్టులు చేసిన పనులకు బిల్లులు చెల్లించ కుంటే వచ్చేనెల డిసెంబర్ నుంచి పనులు నిలిపివేస్తామని బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చైర్మన్ రామారావు హెచ్చరించారు. సోమవారం బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ తో పాటు పలుశాఖల అధికారులకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా బిల్లుల విషయమై మంత్రులు ముఖ్యమంత్రిని పలుమార్లు కలిసి విన్నవించడం జరిగింది. ఇస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని వాపోయారు. నవంబర్ 30లోపు తమ బిల్లుల చెల్లింపు విషయం తేల్చాలని లేకుంటే డిసెంబర్ నుంచి పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ విద్యా చందన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, నవంబర్ 3 : స్పెషల్ కాంపెయిన్ 5.0లో భాగంగా పాఠశాల ఆవరణలో చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేసుకోవాలని భద్రాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) విద్యా చందన అన్నారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరగవాగు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యానంబైలు లను సోమవారం విద్యా చందన సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కరకవాగు హైస్కూల్ పాఠశాలలో 110 మంది విద్యార్థులకుగాను, ఎఫ్.ఆర్.ఎస్.లో 69 మంది మాత్రమే హాజరయ్యారని, విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా 100 శాతం ఉండేలా చూడాలన్నారు. ఎంఓఎంబీలో మంజురైన టాయిలెట్స్ నిర్వహణ గ్రాంట్ తో వెంటనే వినియోగంలోకి వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. స్పెషల్ కాంపెయిన్ లో భాగంగా గదులలో ఉన్న స్క్రాప్ ను వెంటనే మున్సిపాలిటీ ద్వారా పాఠశాల నుంచి తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, తరగతి గదులను వినియోగంలోకి తేవాలని ఆమె చెప్పారు. కంప్యూటర్ ల్యాబ్ ను రెగ్యులర్ గా వినియోగిస్తూ ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీకి సంబంధించిన పాఠ్య అంశాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి, వారు వినియోగించేలా చూడాలన్నారు. యానంబైలును హైస్కూల్ ను సందర్శించి, పాఠశాలలో శిదిలావస్థలో ఉన్న రెండు గదులను వెంటనే తొలగించేటట్లు ప్రపోసల్ సమర్పించాలని, వంట వారు శిథిలమైన గదిలో ఉండకుండా, మరొక చోట వంట చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని



పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను డైనింగ్ హాల్లో జరిగే విధంగా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్డు కొరకు మంజూరైన గ్రాంట్ వివరాలు, పనులు ఆగిన కారణాలను జిల్లా కార్యాలయానికి సమర్పించాలన్నారు. యానంబైలు, ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు గైర్హాజరు అవడంతో, ఇద్దరు ఉపాధ్యాయులకి ఒకే రోజు సెలవుని ఏ విధంగా మంజూరు చేశారో, సంబంధిత వివరాలను జిల్లా కార్యాలయానికి పంపమని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ సూచించిన సాధారణ మొక్కలు, ఔషద మొక్కలు ప్రతీ పాఠశాలలో ఖచ్చితంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోఉపాధ్యాయులకు సూచించారు . ఈ సందర్భనలో పాల్వంచ ఎంపీడీవో భాస్కర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎస్కే. సైదులు, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ కుమార్, పుల్లారావు, ఏపీఓ రంగా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలి

## - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## - అకాల వర్షంతో తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఆదిలాబాద్ నవంబర్ 3 : నేరడిగొండ,బోథ్,ఇచ్చోడ, తాంసి,భీంపూర్, మండల కేంద్రలలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సోయా బిన్, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను వేరు వేరుగా బోథ్ ఎమ్మెల్యే శఅనిల్ జాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతివృష్టితో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తడిసిన పతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని పంటలకు ప్రభుత్వం బోనస్ కల్పించాలని కోరారు. కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయని ఆ యాప్ ఇప్పుడే అమలు చేయకుండా క్రమ క్రమంగా యాప్ మొదలు పెట్టాలని కోరారు. చాలా మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు లేవు ఉన్న నెట్వర్కులు లేవు కావున ఈ ఒకటి రెండు సంవత్సరాలు పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలని ఈ లోపు రైతులకు ఆ అప్ గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అనంతరం ఆప్ అమల్లోకి తేవాలని సూచించారు. రైతులు ఎవరుకూడా దళారులకు పంట అమ్మి మోసపోవద్దని ఎంత లేట్ అయినా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటలను అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల మార్కెట్ చైర్మన్లు, బిఆరెస్ మండల పార్టీ నాయకులు, అధికారులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు ఉన్నారు.

# అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమరసంకేతమవుదాం : సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఇల్లెందు, నవంబర్ 3 : ఈనెల ఆరంభం నుండి 7వ తారీఖు వరకు అమరవీరుల సంస్మరణ సభలు గ్రామ గ్రామాన నిర్వహించండని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా భద్రాద్రి జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలోని పోచారం గ్రామంలో సోమవారం అమరుడు కామ్రేడ్ పులుసు వెంకన్న స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. పోచారం గ్రామంలో పోచారం గ్రామ అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఎల్లన్న నగర్ గ్రామంలో అమరుడు కామ్రేడ్ బానోతు వెంకట్రామ్ స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. రాగబోయిన గూడెంలో స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించి సభకు మోడెం రాంబాబు అధ్యక్షత వహించగా వజ్జ వీరభద్రం జెండా ఆవిష్కరించారు. పోచారంలో చాందవత్ బాలు అధ్యక్షత వహించగా బుర్ర లక్ష్మయ్య జెండా ఆవిష్కరించారు. ఎల్లన్న నగర్ లో అజ్మీర రాంజీ అధ్యక్షత వహించగా బానోతు బిచ్చ జండా ఆవిష్కరించారు రాగబోయిన గూడెం గ్రామంలో ఈర్ప రోషన్న స్తూపం వద్ద కల్లోజు శ్రీను అధ్యక్షత వహించగా, ఇరుప వెంకన్న జెండా ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సభలలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయని రాజు జిల్లా నాయకులు బుర్ర వెంకన్న పీ.డీ.ఎస్.యూ. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి



డివిజన్ నాయకులు శ్రీరామ్ కోటయ్య, కొమరవరం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు. అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు జూకంటి గాంధీ, ప్రాంతీయ కమిటీ నాయకులు గుగులోతు బద్రు, కొమరారం మాజీ ఎంపిటిసి అజ్మీర బిచ్చలు మాట్లాడుతూ, 100 ఏళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్లు భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాల అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కోడి కృష్ణ,భూక్య శ్రీను, అజ్మీర పెద్ద శక్రం, బండి నారాయణ, తేలె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార రంగానికి కొత్తగూడెం కేంద్రంగా మారుతోంది

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.**

**- 'విద్యానగర్'లో ఇంధన 'ఫిల్లింగ్ స్టేషన్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం, నవంబర్ 3 : వినియోగదారులకు మెరుగైన, నమ్మకమైన సేవలు అందించడం ద్వారానే వ్యాపారాభివృద్ధి సాధ్యమవుతుందని, వ్యాపారులు ఆదిశగా సేవలందించి వినియోగదారులను పెంచుకోవాలని భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు



చేసిన జేపీ గోయల్ ఫిల్లింగ్ స్టేషన్, హిందుస్థాన్ పెట్రోల్ బంకును సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, కొత్తగూడెం, చుంచుపల్లి, పాల్వంచ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడానికి అనుకూలమైన పట్టణాలని, ఇప్పటికే పెద్ద వ్యాపార సంస్థలు స్థాపించబడ్డాయని, మరిన్ని సంస్థలు ముందుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బ్యాంకు ఏర్పాటుచేసిన నిర్వాహకులు మహావీర్ అగ్రవాల్, మనీష్ కుమార్ అగ్రవాల్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజనల్ పోలిసు అధికారు రహమాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు.

# సింగరేణిలో ఏఐటియూసీ పోరు బాట

**- కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తాం**

**- కొత్తగూడెం శేషగిరి భవన్ లో మిరియాల రంగయ్య**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 3 : సింగరేణి కాలరీస్ కంపెనీలో చాలాకాలంగా పెండింగ్ లో ఉన్నసమస్యల పరిష్కారం కోసం సింగరేణి గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పోరు బాట పట్టింది. ఈ మేరకు సోమవారం ఉదయం భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలోని శేషగిరిభవన్ లో గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశం లో అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ కంపెనీలో చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల పత్రాలు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రీజియన్ లో ఉన్న వికె కోల్ మైన్ లో బొగ్గు సింగరేణి కార్మికులచే తియ్యాలని తెలిపారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, సిఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న అన్ని మైన్స్, డిపార్ట్ మెంట్ల వద్ద నిరసన కార్యక్రమలు, 8న జీఎం కార్యాలయాల వద్ద భారీ ధర్నాలు విజయవంతం చెయ్యాలని ఆయన కార్మికులను కోరారు. అదేవిధంగా సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చి, ప్రతి



కార్మికుడికి 200వందల గజలస్థలం తో పాటు 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశంగా ఉద్యోగాలు కల్పించాలని, సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ప్రతీ కార్మికుడు సంవత్సరానికి 150 మస్టర్లు చెయ్యాలనే నిబంధనతో ఇచ్చిన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, హుమాయూన్, లక్ష్మీనారాయణ, బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆరోగ్య కార్యక్రమాలపై సిఆర్ఎం బృందంతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్షా సమావేశం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 3 : జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించుటకు సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం జిల్లాను సందర్శించింది. ఈ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన సిఆర్ఎం బృంద సభ్యులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్న సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుతున్న ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, మాతా-శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ చర్యలు, వైద్య సేవల విస్తరణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత తదితర అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. సిఆర్ఎం బృందం నవంబర్ 3 నుండి 7వరకు జిల్లాలోని వివిధ ప్రభు త్వ వైద్య సంస్థలను సందర్శించి, ఆరోగ్య సేవల అమలు స్థాయిని, సిబ్బంది పనితీరును, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించనుంది. ఈ సందర్భంగా బృందం వైద్య సదుపాయాల అందుబాటు, మౌలిక వసతుల వినియోగం, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కూడా విశ్లేషించనుంది.ఈ బృందంలో అడ్వైజర్, సిపిసీపీహెచ్సీ డా.గురిందర్ బీర్ సింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎయిమ్స్ మంగళగిరి డా.బి.వెంకట శివారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, పి.ఆర్.సి. లక్నో డా.అజయ్ పాండే, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీజీఐఎంఆర్, చండీగఢ్ డా.అంకిత కంకర్య, సీనియర్ కన్సల్టెంట్, ఎన్.హెచ్.ఆర్. పాలసీ, ఏంఓహెచ్ డబ్లూ డా.అనర్ సింగ్, సీనియర్ కన్సల్టెంట్, పీహెచ్ఏ, డా.కల్పనా భవానియ ఎన్.హెచ్.ఎస్.ఆర్.సీ.సభ్యులుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.జయలక్ష్మి, వివిధ ఆరోగ్య ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి

**- ప్రభుత్వ వైద్య కళాశాల వైట్ కోట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**







(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 3 : వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు ఎంబిబిఎస్ వైద్య వృత్తిలో అడుగుపెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీకని, ఇది కేవలం ఉద్యోగం కాదని, సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యతన్నారు. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలని ఆయన తెలిపారు. వైద్యుల చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. వైద్యులు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలని, ఈ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలని కలెక్టర్ నూతన విద్యార్థులకు సూచించారు. "వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక" అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- విద్యా ప్రమాణాల పెంపుపై సంబంధిత అధికారులతో**

**- సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, నవంబర్ 03 : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పిల్లలలో కనీసం 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా ప్రమాణాల పెంపు పై సుల్తానాబాద్ ,ముత్తారం, జూలపల్లి , ధర్మారం ఎలిగేడు, కమాన్ పూర్ మండలాలకు సంబంధించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో కనీసం 90% విద్యా సంవత్సరం ముగిసే నాటికి విద్యా ప్రమాణాలు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక తరగతులలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు కనీసం అర గంట సమయం తెలుగు, ఇంగ్లీషు పట్టణం స్కిల్స్ పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. పిల్లలకు చదవడం అలవాటు అయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ఎలా చదవాలి అనే అంశాన్ని పిల్లలకు వివరించాలని, పాఠశాలల్లో గోడల పై ప్రతిరోజు ఒక కొత్త పదం రాసి పిల్లలకు నేర్పుతూ వారి వొకాబులరీ పెంచాలని అన్నారు. పిల్లలు కనీస విద్యా ప్రమాణాల పెంపు పట్ల పాఠశాలలు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నెల వారి లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలని అన్నారు. లెక్కలకు సంబంధించి పిల్లలకు మల్టిప్లికేషన్, డివిజన్ రావడం లేదని , దీనిపై ఉపాధ్యాయులు దృష్టి సారించి పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పాలని అన్నారు. ప్రతి పాఠశాల రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించుకుంటూ వాటి పురోగతిని రివ్యూ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పాఠశాలల హెడ్ మాస్టర్ లు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్, ఫీజు రీ-ఇంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**- విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి**

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం, నవంబర్ 3 : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజికవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ, గత నాలుగేళ్లగా పెండింగ్ లో ఉన్న రూ.8500 స్కాలర్ షిప్, ఫీజు రీ-ఇంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరినట్లు తెలిపారు. ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలల్లో స్కాలర్ షిప్, ఫీజు రీ-ఇంబర్స్ మెంట్ ఇవ్వకపోవడం బాధాకరం అని, పెండింగులో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీ-ఇంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కూడా కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదని, మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు రోడ్లు ఎక్కుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని అజిత్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని, తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు ఉమ మహేశ్వరరావు, కళ్యాణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, నవంబర్ 03 : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన గుండ. రమేష్ తను కల్లు గీత కార్మికుడనని ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం కలిగిందని తనకు పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బి. రవికుమార్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన ఎం. సమ్మక్క ఒంటరి మహిళ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా డి ఆర్ డి ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన డి. శంకరయ్య హనుమాన్ దేవాలయం దగ్గర రెండు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది చేస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్.ఎల్.సి. కార్యక్రమం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, నవంబర్ 3:భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా పాల్వంచ నెహ్రూనగర్ లోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నేతృత్వ సమావేశం నిర్వహించారు. స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగింది. ఈ ప్రదర్శన సమావేశంలో మొదటి, రెండవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి తరగతి గదిలో తాము నేర్చుకున్న విషయాలను తల్లితండ్రుల ముందు అద్భుత విద్యాకౌశల్య ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమాదేవి విద్యార్థుల ప్రదర్శనను జూమ్ లో తిలకించి విద్యార్థులు, తల్లితండ్రులతో మాట్లాడుతూ, నేటి ఈ చిన్న చిన్న అడుగులే భవిష్యత్తులో గొప్ప కలలు చేరుకోవడానికి శ్రీకారమని తెలిపారు. నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల రెడ్డి తన సందేశంలో నారాయణ విద్యాసంస్థ ప్రారంభించిన ఈ విద్యార్థుల నేతృత్వ సమావేశం తల్లితండ్రులు తమ పిల్లల గురించి కోరుకునే బంగారు భవిష్యత్తుకు పునాది అన్నారు. ఖమ్మం ఎజిఎం రాంకీ మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల నేతృత్వంలో సమావేశాలు నిర్వహించడం ఒక గొప్ప అభివృద్ధి పునాదని, దీనిద్వారా విద్యార్థులు తమ విద్యా పురోగతిని తల్లిదండ్రులకు ప్రదర్శించడం, తమ అభ్యాస అనుభవాలను పంచుకోవడం ద్వారా మాట్లాడే నైపుణ్యం, విశ్వాసం పెంపొందించుకుంటారు" అని పేర్కొన్నారు. ఆర్ అండ్ డి స్వాతి లక్ష్మి




మాట్లాడుతూ, విద్యార్థులు ఎస్.ఎల్.సి. కోసం తరగతి గదులను స్వయంగా అలంకరించడం, వివిధ మార్గాల్లో తమ అభ్యాసాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయమని వారు నేర్చుకున్న భావనలపై ప్రసంగాలు ఇవ్వడం, తల్లిదండ్రులతో తమ పురోగతిని చర్చించడం వారి బాధ్యతా భావం, అంకితభావానికి నిదర్శనమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి ఎలాంటి విన్నూత కార్యక్రమం నిర్వహించిన నారాయణ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. తమ చిన్నారులపై ప్రశంసలు కురిపించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి, కోఆర్డినేటర్ వినోదలక్ష్మి, ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ నరేష్, సిసిఏ రహీమా, ఆర్ట్ క్రాఫ్ట్ యామిని, ఏవో వీర, పిఇటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## జనావాసాల మధ్య వైన్స్ షాపులను పెట్టకుండా చర్యలు తీలుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కివినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 3 : యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండల కేంద్రంలో జనావాసాల మధ్య కొత్తగా ఏర్పాటు చేస్తున్న వైన్స్ షాపులను ఎంప్లాయిస్ కాలనీ నుంచి తరలించాలని కాలనీ వాసులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతము ఇదే వీధిలో 2 వైన్స్ షాపులు దగ్గర దగ్గరగా నడుపుతున్నారని వాటి వల్ల మా కాలనీ వాసులందరము ముఖ్యంగా పిల్లలు, మహిళలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. మరో వైన్స్ షాపు ఏర్పాటు చేయడం వల్ల కాలనీలోని కుటుంబాలు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల మధ్యలో కాకుండా దూరంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయాన్ని దయచేసి పరిశిలించి మ కాలనీలో ఏర్పాటు చేయబోయే వైన్స్ షాపును తరలించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గంగమ్మ తల్లి దేవాలయ ప్రతిష్టాపనలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, నవంబర్ 03 : మెట్‌పల్లి గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద చెరువు కట్ట వద్ద సోమవారం జరిగిన గంగమ్మ తల్లి దేవాలయ ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వైద్యులు చిట్నేని రఘుతో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఉత్సవ వేడుకల్లో భాగంగా గంగమ్మ తల్లికి బీజేపీ రాష్ట్ర నాయకులు, వైద్యులు చిట్నేని రఘు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం నాయకులు డాక్టర్ రఘును శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులవృత్తినే నమ్ముకొని ఎంతోమంది గంగపుత్రులు జీవనం సాగిస్తున్నారని, కష్టాన్ని నమ్ముకొని బ్రతికే ప్రతీ ఒక్క గంగపుత్రునిపై అమ్మవారి కృప ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా అమ్మవారి చల్లని చూపుతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, గంగపుత్ర గుండ్ల సంఘ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




## పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం ధర్నాను విజయవంతం చేయండి

**- అఖిలభారత రైతుకూలీ సంఘం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేకులపల్లి, నవంబర్ 3 : ప్రభుత్వ సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ పత్తిలో తేమ శాతం ఉందన్న నెపంతో కొనుగోలు చేయడం లేదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకెఎంఎస్, ఇఫ్టూ మండల కమిటీల ఆధ్వర్యంలో రైతులతో కలిసి నాయకులు సోమవారం భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలంపాడు, పెట్రామ్ చలక ,గ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, మొక్కజొన్న పత్తి తదితర పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్తీ వెంకటేశ్వర్లు, భూక్యా హర్జా, నర్సింగ్, డి.ప్రసాదు, ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా పట్టివేత

**- ద్విచక్రవాహనాలు తనిఖీలో పట్టుబడ్డ ముఠా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబ్‌నగర్, నవంబర్ 3 : దాడులు చేస్తున్నా గంజాయి తరలింపు ఆగడం లేదు. వరుసగా పలు జిల్లాల్లో గంజాయి రవాణా సాగుతూనే ఉంది. తాజాగా నారాయణపేట జిల్లాలో అంతరాష్ట్ర గంజాయి ముఠా పట్టుబడింది. ఈ ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వినీత్ మీడియాకువివరించారు. కృష్ణ మండల పోలీసులు కున్సి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్రవాహనాలపై అనుమానాస్పదంగా వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని ఇచ్చిన సమాచారంతో కృష్ణ మండలం రైల్వేస్టేషన్‌లో మరో 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వారితో పాటు ఓ మహిళ, మరో తొమ్మిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో గంజాయి విక్రయిస్తున్న వారు, సేవిస్తున్న వారు ఉన్నారన్నారు. వారందరూ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించినట్లు చెప్పారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు, తీసుకున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. గంజాయి వాడినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిఎంఎస్-03 విజయవంతం పట్ల సంబరాలు జరుపుకున్న భారత్ సురక్ష సమితి నాయకులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, నవంబర్ 03 : సిఎంఎస్-03 ఉపగ్రహం విజయవంతం పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు సోమవారం జగిత్యాల పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. ఇస్రో సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తహసిల్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ, ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి, ఇస్రో శాస్త్రవేత్తలకు భారత్ సురక్ష సమితి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు మాట్లాడుతూ అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. మొట్టమొదటిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అత్యంత బరువైన సీఎంఎస్ -3 ఉపగ్రహాన్ని భారత భూమిపై నుండి ప్రయోగించడం ఇదే మొదటిసారి అని, భారతదేశం సాధించిన గొప్ప ఘనత అని అన్నారు. 2013 లో ప్రయోగించిన జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారని, ఇది భారత భూభాగంతో పాటు సముద్ర తీర ప్రాంతంలో అన్నివేళలా సేవలు అందిస్తుందని, ముఖ్యంగా ఇది మన నౌకాదళానికి తగిన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న సాంకేతిక ప్రగతికి ఇది నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ వేముల దేవరాజం నరేందుల శ్రీనివాస్ గాదాసు భూమన్న, సిరిపురం గంగారం, చిలుక రాజన్న, తునికి అంజన్న, మాజీ కౌన్సిలర్ బండారు మల్లికార్జున్, భోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**- అర్జీలను స్వీకరించిన మెట్పల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి**




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, నవంబర్ 03 : ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మెట్పల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డిలు అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మరిన్ని అవార్డులు అందుకోవాలి

**- రాచకొండ సిపి సుధీర్ బాబు**

**- కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్న సీఐ చంద్రబాబు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 3 : కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డు అందుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల రూరల్ సీఐ చంద్రబాబు నగరిని రాచకొండ సిపి జి.సుధీర్ బాబు, నేరేడ్‌మెట్ కమీషనరేగ్ ఆఫీస్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరిన్ని అవార్డులు అందుకుని రాచకొండ కమిషనరేట్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులలో విశిష్ట సేవలు అందించినందుకు గాను భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్నారు. ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయని స్పెషల్ ఆపరేషన్స్, ఇన్వెస్టిగేషన్, ఇంటలిజెన్స్, ఫోరెన్సిక్ సైన్స్‌లలో అద్భుత ప్రతిభ కనబరిచిన వారికి మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ హోమ్ అఫైర్స్ వారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (తేదీ 31.10.2025) సందర్భంగా ఈ 'కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్' అవార్డ్స్ ప్రకటించారు. గతంలో ఈ నాలుగు విభాగాలకు నాలుగు వేర్వేరు అవార్డులు స్పెషల్ ఆపరేషన్ మెడల్, యూనియన్ మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్, అసాధారణ ఆసూచన కుశలత పథక్, యూనియన్ మినిస్టర్ అవార్డ్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ ఇన్ ఫోరెన్సిక్ సైన్స్, పేర్లతో ఉండగా, ఫిబ్రవరి-2024 లో నాలుగు అవార్డులను కలిపి ఒకే అవార్డ్ పేరిట ఇవ్వాలని నిర్ణయించినారు. ఈ సంవత్సరం తమ విధి నిర్వహణలో అత్యంత సమర్థతతో డ్యూటీ చేసిన ఐజి స్థాయి అధికారి నుండి కానిస్టేబుల్ స్థాయి అధికారి వరకు మొత్తం 1466 మంది పోలీసు అధికారులకు భారత ప్రభుత్వం ఈ అవార్డ్ ప్రకటించినదని ఇందులో పహల్గామ్ ఉగ్ర దాడికి తెగబడిన ఉగ్రవాదులను ఏరివేయడానికి భారత సైన్యం, భద్రతా దళాలు, జమ్మూ పోలీసులు సంయుక్తంగా చేపట్టి విజయం సాధించిన 'ఆపరేషన్ మహాదేవ్' లో పాలుపంచుకున్న కాశ్మీర్ రేంజ్ ఐజి వి.కె.బిర్డీ, శ్రీనగర్ సీనియర్ ఎస్పీ జీ.వీ.సందీప్ చక్రవర్తి లతో సహా 19 మంది జమ్మూకాశ్మీర్ పోలీసులు ఈ అవార్డ్ గ్రహీతలలో ఉన్నారు. తెలంగాణా రాష్ట్రం నుండి ఎంపికైన అధికారులు, ఇన్స్పెక్టర్లు చంద్రబాబు- నగరి, భువనగిరి రూరల్ సిఐ, రాచకొండ, ఉపేందర్‌రావు జాల, ఇన్స్పెక్టర్, సైబరాబాద్, తిరుపతి వాసాల, ఇన్స్పెక్టర్, సిఐ సెల్, వారు నేర పరిశోధనలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎన్నికైనారు. అదేవిధంగా స్పెషల్ ఆపరేషన్ విభాగంలో సిఐ సెల్ కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ఏ.లక్ష్మణ్ రావు, జి.జాకబ్‌లు ఈ అవార్డుకు ఎన్నికైనారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 3: భద్రాద్రి-కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో సంస్థలో ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని నిర్వహించడం, దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి సోమవారం ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ర్యాగింగ్ యొక్క ప్రతికూల ప్రభావం, అటువంటి కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల కలిగే పరిణామాల గురించి పాల్వంచ డీఎస్పీ, ముఖ్య అతిథి సతీష్ కుమార్ వివరించారు ప్రభుత్వ వైద్య కళాశాలలో, ర్యాగింగ్ పట్ల సంస్థ జీరో-టాలరెన్స్ విధానాన్ని హైలైట్ చేశారు. ర్యాగింగ్ నిరోధక చట్టం కోసం, చట్టాన్ని ఉల్లంఘించినందుకు శిక్షల గురించి విద్యార్థులకు సమాచారం అందించారు. గౌరవం, స్నేహపూర్వకత సూత్రాలను నిలబెట్టడానికి, ర్యాగింగ్ ఏవైనా సంఘటనలను అధికారులకు నివేదించడానికి విద్యార్థి ప్రతినిధులు ప్రమాణం చేశారు. ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని కొనసాగించడానికి, పరస్పర గౌరవం, అవగాహన సంస్కృతిని ప్రోత్సహించడానికి ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు నుంచి మంచి ఆదరణ లభించింది. సంస్థలో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కొనసాగించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు అని చెప్పవచ్చు. ప్రభుత్వ వైద్య కళాశాల, భద్రాద్రి కొత్తగూడెం యాంటీ ర్యాగింగ్ కమిటీ తరపున డా. ఎం.శ్రీహరి రావు, ఏడీఎంఈ, డీన్ అండ్ ప్రిన్సిపాల, ఎస్ ఏఐకె.సుమన్, షీ టీం ఎస్ఐ రమాదేవి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు కార్యక్రమం లక్ష్యంగా వివిధ అంశాలు విద్యార్థులకు వివరించారు.

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జోరు పెంచిన ఏఐటియుసీ

**- యాజమాన్యం నిర్లక్ష్యం వీడిసమస్యలు పరిష్కరించాలి, లేకపోతే సమ్మె!**

**- ఏఐటియుసి కేంద్ర కమిటి ఉప కార్యదర్శి కె.సారయ్య**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



టేకులపల్లి, నవంబర్ 3 : కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి సిఎండి, డైరెక్టర్ పాతో పలుమార్లు చర్చలు జరపగా సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఏఐటీయూసీ కేంద్ర కమిటి ఉప కార్యదర్శి కె .సారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం కోయగూడెం ఓసిలో జరిగిన గేట్ మీటింగులో సారయ్య మాట్లాడుతూ, కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా, యాజమాన్యం రాజకీయ జోక్యంతో జాప్యం చేస్తూ సమస్యలను పక్కదారి పట్టిస్తుందన్నారు. మారుపేర్ల సమస్య విషయంలో సర్కులర్ జారీ చేయకుండా తత్సారం చేస్తున్నదన్నారు. సొంత ఇంటి పథకం కోసం కమిటీ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డు నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. వెంటనే మెడికల్ బోర్డు నిర్వహణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.





## అధ్వాన్నంగా మారిన వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్

**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), నవంబర్ 3 : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా ఉందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోడ్డు పై గోదావరి ఖని కి వెళ్ళేందుకు సమీప ప్రాంతాల ప్రజలు, వాహన దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా ఈ రోడ్డు పై యైటింక్లైయిన్ కాలనీకి వెళ్ళే ప్రధాన నీటి పైపులు లీకేజీ కారణంగా నీరు వృధాగా పోవడం వల్ల రోడ్డు అం తా బురద నీరుగా మారి అధ్వాన్నంగా ఉందని దీని వల్ల వాహన దారులు జారీ పడె ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. వెంటనే యాజమాన్యం రోడ్డుపై నీటి లీకేజీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇట్టి రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు ఉన్నాయని వాటిని తొలగించక పోవడం వల్ల దుర్వాసనతో ఈ దారి వెంట వెళ్ళే వారు ఇబ్బందులు పడుతు న్నారని ఆయన అన్నారు. వెంటనే యాజమాన్యం రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, అదేవిధంగా లైట్ లు ఉన్నా రాత్రి పూట వెలగడం లేదని, వెంటనే ఇట్టి రోడ్డు పై లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## రైతు కూలీల సంక్షేమమే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లక్ష్యం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, నవంబర్ 3 : రైతు కూలీల సంక్షేమమే లక్ష్యంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలో పర్యటించి రైతు కూలీలను మహిళా కూలీలను కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విచారించి మాట్లాడారు. ఎవరికి ఏ సమస్యలు వచ్చినా వాటిని తనకు తెలిపితే ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు చేరవేసి పరిష్కారంతో పాటు తగిన సహాయ సహకారాలు అందించానికే మీ వద్దకు వస్తున్నానని


## ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి

**- గోదావరిఖని ఏసీపి రమేష్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రామగుండం, నవంబర్ 3 : పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదు దారులను మర్యాదపూర్వకంగా సిబ్బంది వ్యవహరించాలని గోదావరిఖని ఏసీపి మడత రమేష్ అన్నారు సోమవారం వార్షిక తనకి లో భాగంగా అంతర్గాం పోలీస్ స్టేషన్లను తనకి నిర్వహించిన అనంతరం మాట్లాడారు పోలీస్ స్టేషన్ తనకి వచ్చిన ఏసీపీ రమేష్ కు ఎస్ఐ వెంకట్ సిబ్బంది పుష్ప గుచ్చాలని అందించి స్వాగతం పలికారు ప్రజల లోనమ్మకాన్ని కలిగించడంతోపాటు పోలీసు వ్యవస్థ పట్ల వారిలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతి పోలీసు ఉద్యోగి నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఏసీపీ రమేష్ సూచించారు ఏసిపి వెంట రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ అంతర్గాం ఎస్ఐ వెంకట్ ఉన్నారు పోలీస్ స్టేషన్ పరిసరాలు అన్ని రకాల వసతులు ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలపట్ల ఏసిపి సంతృప్తిని వ్యక్తం చేశారు



## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**- శ్రీ రామచంద్రలో మోటివేషనల్ క్లాస్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 3 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.పద్మ అధ్యక్షతన కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ హిస్టరీ లెక్చరర్ జె.అబ్రహాం మాట్లాడుతూ, చదువు అంటే ఉద్యోగం సాధించడం మాత్రమే లక్ష్యం కాకూడదని చదువుతోపాటు మంచి ప్రవర్తన, సంస్కృతి సంప్రదాయాలకు విలువనిచ్చినప్పుడే పరిపూర్ణమైన విద్య అవుతుందని అన్నారు. తద్వారా జీవితాన్ని మరింత మెరుగైన రీతిలో మలచుకోగలమని అన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కె.వనజ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.పూర్ణచంద్రరావు, మహిళా సాధికారత విభాగం సమన్వయ కర్త డా.ఎన్.విద్యా ప్రవీణ, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.ఎన్. అనిత, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొ న్నారు.

# ఆరోగ్యం

## నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు కరిగిపోతాయా?



ప్రస్తుతం చాలామంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. అందులో కూడా కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడేవాళ్ల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే కిడ్నీలో రాళ్లు ఉంటే అవి కరిగిపోవాలంటే ఎక్కువగా నీళ్లు తాగాలని డాక్టర్లు సిఫార్సు చేస్తుంటారు. అయితే ఇందులో ఎంత నిజం ఉంది? నీరు త్రాగడం వల్ల నిజంగానే మూత్రపిండాల్లో రాళ్ళు నిజంగా తొలగిపోతాయా? అయితే ఎన్ని లీటర్ల నీళ్లు తాగాలి? ఈ ప్రశ్నలకు సమాధానం ఇప్పుడు చూద్దాం.

నీరు త్రాగడం వల్ల కిడ్నీలో రాళ్ళు తొలగిపోతాయా? మూత్రపిండాల ప్రక్రియ సక్రమంగా పనిచేయడంలో నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఇది మలాన్ని పలుచన చేయడమే కాకుండా ఎటువంటి చికాకు లేకుండా సులభంగా బయటకు రావడానికి కూడా సహాయపడుతుంది. నీరు త్రాగడం ద్వారా ఖనిజాలు, లవణాలు మూత్రపిండాల లోపల రాళ్ల రూపంలో పేరుకుపోవు. నీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

**ఎన్ని లీటర్ల నీళ్లు తాగాలి**

ఎవరికైనా చిన్న కిడ్నీ రాయి అంటే 5 మిమీ కంటే తక్కువ రాయి కిడ్నీలో ఉంటే కొన్ని సందర్భాల్లో అది మూత్ర నాళం నుండి బయటకు వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఎక్కువ నీరు త్రాగడం అంటే రోజుకు కనీసం 2.5–3 లీటర్లు లేదా 8 నుండి 12 గ్లాసుల నీళ్లు తాగితే ప్రేగు కదలికల ఫ్రీక్వెన్సీని పెంచుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. అదే సమయంలో శరీరం హైడ్రేటెడ్ గా ఉంటే రాళ్ళు క్రమంగా చిన్నవి అవుతాయి. అయితే కిడ్నీలో రాయి మధ్యస్థం నుండి పెద్దది అంటే 5 మిమీ లేదా అంతకంటే పెద్దదిగా ఉంటే నీరు త్రాగటం వల్ల మాత్రమే అది కరిగిపోదు. పెద్ద రాళ్లకు..మందులు, షాక్ వేవ్ లిథోట్రిప్సీ లేదా ఆపరేషన్ అవసరం కావచ్చు. కిడ్నీలో రాళ్లు అనేది పెద్ద సమస్య కాబట్టి దీని గురించి తెలిస్తే ఆలస్యం చేయకుండా నిపుణులను సంప్రదించి తగిన చర్యలు చేపట్టడం ఉత్తమం.

## రాయలసీమ స్పెషల్ రెసిపి..

### 1000 ఏనుగుల బలం వస్తుంది,ఎలా చేసుకోవాలంటే

**రాయలసీమ అంటే ఎవరికైనా ముందుగా గుర్తుకొచ్చేది పదం పౌరుషం. రాయలసీమ వాళ్ల ఆ పౌరుషం గొడ్డుకారం నుంచే వస్తుందని చెబుతుంటారు. గొడ్డుకారం రాయలసీమ వంటకాలలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. రాయలసీమకు చెందిన ప్రజలు ఈ గొడ్డు కారం తినేందుకు బాగా ఇష్టపడతారు. అందుకే అక్కడ ప్రతి ఒక్కరి ఇంట్లో ఏది ఉన్నా లేకున్నా గొడ్డు కారం మాత్రం తప్పక ఉంటుంది. ఈ కారం అన్నంలోకి, దోసెల్లోకి, ఇడ్లీలోకి,ఇతర టిఫిన్లలోకి చాలా బాగుంటుంది. గొడ్డు కారం తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని డాక్టర్లు కూడా చెబుతుంటారు. అలాంటి గొడ్డుకారాన్ని రాయలసీమ స్టైల్ లో ఎలా చేసుకోవాలి,దీని తయారీకి కావాల్సిన పదార్థాలేంటో ఇక్కడ చూడండి.**

గొడ్డు కారం తయారీకి కావాల్సిన పదార్థాలు – ఎండుమిరపకాయలు–25 –ఉల్లిపాయలు– 2 –వెల్లుల్లి–12 రెబ్బలు –చింతపండు– నిమ్మపండు సైజు అంత –జీలకర్ర–1 టీస్పూన్ – ఆవాలు– 1/2 టీస్పూన్ –నూనె– 2 టేబుల్ స్పూన్లు –ఉప్ప – కరివేపాకు గొడ్డు కారం తయారీ విధానం –ముందుగా ఎండుమిర్చిని శుభ్రంగా కడిగి, వాటిని చిన్న ముక్కలుగా తుంచుకోవాలి. –ఉల్లిపాయలను కూడా చిన్నగా తరుగుకోవాలి. –వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీసి వాటిని కూడా చిన్నగా తరుగుకోవాలి. –చింతపండును కొద్దిగా నీటిలో నానబెట్టాలి. –ఒక మిక్సీ జార్‌లో ఎండుమిర్చి, ఉల్లిపాయలు, వెల్లుల్లి, జీలకర్ర, ఆవాలు, ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. –గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. –నానబెట్టిన





చింతపండును పిండి, దాని రసాన్ని కూడా మిశ్రమంలో కలపాలి. –స్టవ్ మీద ఒక పాన్ పెట్టి అందులో ఆయిల్ పోసి వేడి చేయాలి. –నూనె వేడెక్కిన తర్వాత కరివేపాకు వేసి వేయించాలి. –కరివేపాకు వేగిన తర్వాత గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని పాన్‌లో వేసి బాగా కలపాలి. –మిశ్రమాన్ని మీడియం మంట మీద 5–10 నిమిషాలు వేయించాలి. –కారం వేగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి దానిని చల్లారనివ్వాలి. అంతే గొడ్డు కారం రెడీ. ఫ్రిజ్‌లో 1–2 వారాల వరకు ఈ కారాన్ని నిల్వ చేసుకోవచ్చు. –మీరు కారంను మరింత రుచిగా చేయాలనుకుంటే, కొద్దిగా బెల్లం కూడా వేసుకోవచ్చు. –చల్లారిన తర్వాత కారాన్ని ఒక గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి.

## ఈ పప్పుపై,మాంసాహారం కూడా పనికిరాదు



ఆకుకూరల్లో బచ్చలి కూర పోషకాలతో నిండి ఉన్న కూర. ఇది ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుంది. ఇందులో ఐరన్, కాల్షియం, విటమిన్స్, యాంటీ యాక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బచ్చలికూరతో పప్పు చేసుకుంటే ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. అలాగే శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా అందుతాయి. దీనిని ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కావలసిన పదార్థాలు 1 కప్పు కందిపప్పు 2 కప్పుల సన్నగా తరిగిన బచ్చలికూర 1 ఉల్లిపాయ, సన్నగా తరిగినది 2 టమోటాలు, సన్నగా తరిగినవి 1/2 టీస్పూన్ పసుపు పొడి 1 టీస్పూన్ కారం పొడి 1/2 టీస్పూన్ ధనియాల పొడి 1/4 టీస్పూన్ జీలకర్ర పొడి రుచికి సరిపడా ఉప్పు.

2 టేబుల్ స్పూన్ల నూనె కొద్దిగా ఆవాలు కొద్దిగా జీలకర్ర 2 ఎండుమిర్చి కొద్దిగా కరివేపాకు.

తయారీ విధానం ముందుగా కందిపప్పును శుభ్రంగా కడిగి, కుక్కర్‌లో వేసి, 2 కప్పుల నీరు పోసి, 3–4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించండి. ఆ తరువాత ఉడికిన పప్పును మెత్తగా చేసుకోవాలి.

ఇప్పుడు ఒక గిన్నెలో నూనె వేడి చేసి, ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి మరియు కరివేపాకు వేసి వేయించండి. ఆ తరువాత అందులో ఉల్లిపాయ వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. అనంతరం అందులో టమాటోలు వేసి మెత్తగా అయ్యేవరకు వేయించుకోవాలి. తరువాత పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి మరియు జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. అనంతరం బచ్చలికూర వేసి కొద్దిసేపు వేయించండి. అలాగే ఉడికించిన పప్పు మరియు రుచికి సరిపడా ఉప్పు వేసి కలుపుకోవాలి. ఇప్పుడు 5 నిమిషాలు ఉడికించి, వేడి వేడిగా అన్నంతో వడ్డించుకుంటే ఎంతో రుచికరమైన బచ్చలికూర పప్పు సిద్ధమైనట్లే.

## అమెరికాలో చేపల పులుసును ఇలానే చేసుకుంటారు



చేపల పులుసు అంటే ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టం ఉంటుంది. దీనిని ఒక్కొక్కరు ఒక్కో విధంగా చేసుకుంటారు. ఇందులో దట్టించే మసాలా, ఆ చేపల ముక్కలు నోట్లోకి వెళ్ళగానే ఆహ కమ్మని రుచి కోసం అందరూ తహతహలాడుతుంటారు. మన దగ్గర ఈ చేపల పులుసును చాలా సాధారణమైన పద్ధతిలో చేసేస్తారు. కానీ అమెరికాలో ఎలా చేసుకుంటారో తెలుసా? ఈ స్టోరీలో దాని గురించి వివరించాము, పూర్తిగా చదివి అమెరికాలో చేపల పులుసును ఎలా చేసుకుంటారో తెలుసుకొని మీరూ ట్రై చేయండి.

1 %ఎస్త్ర% చేప ముక్కలు (మీరు ఏ రకమైన చేపను అయినా ఉపయోగించవచ్చు, కానీ తెలుపు చేపలు బాగుంటాయి) 2 ఉల్లిపాయలు, సన్నగా తరిగినవి 2 టమోటాలు, సన్నగా తరిగినవి 1 అల్లం ముక్క, చిన్నగా తరిగినది 4 వెల్లుల్లి రెబ్బలు, చిన్నగా తరిగినవి 2 పచ్చిమిర్చి, చీలికలు 1/2 టీస్పూన్ పసుపు పొడి 1 టీస్పూన్ కారం పొడి 1 టీస్పూన్ ధనియాల పొడి 1/2 టీస్పూన్ జీలకర్ర పొడి 1/4 టీస్పూన్ మెంతుల పొడి కొద్దిగా చింతపండు పులుసు రుచికి సరిపడా ఉప్పు కొద్దిగా నూనె కొత్తిమీర, సన్నగా తరిగినది (గార్నిష్ కోసం) తయారీ విధానం చేప ముక్కలను శుభ్రంగా కడిగి, కొద్దిగా ఉప్పు మరియు పసుపు పొడి వేసి పక్కన పెట్టండి. ఒక గిన్నెలో నూనె వేడి చేసి, అందులోనే ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. అలాగే అందులోనే అల్లం, వెల్లుల్లి మరియు పచ్చిమిర్చి వేసి కొద్దిసేపు వేయించండి.

ఆ తరువాత ఆ మిశ్రమంలో టమాటోలు వేసుకోవాలి. అవి మెత్తగా అయ్యే వరకు వాటిని బాగా వేయించుకోవాలి. అనంతరం పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి, జీలకర్ర పొడి మరియు మెంతుల పొడి వేసి బాగా కలపండి. కొద్దిసేపు ఉడికిన తరువాత అందులో చింతపండు పులుసు మరియు రుచికి సరిపడా ఉప్పు వేసి కలపండి. పులుసు బాగా మరిగి తెర్లిన తరువాత అందులో ముందుగా శుభ్రం చేసి పెట్టుకున్న చేప ముక్కలను వేసుకొని ఓ పది నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. అనంతరం పై నుంచి కొత్తిమీర చల్లుకుంటే ఎంత రుచికరమైన అమెరికా స్టైల్ చేపల పులుసు సిద్ధమైనట్లే.

# సినిమా న్యూస్




## ధనుష్ 'అమరన్'.. బుట్ట బొమ్మకు ఛాన్స్..?



కోలీవుడ్ స్టార్ ధనుష్ రీసెంట్ గా ఇడ్లీ కొట్టు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఐతే ఆ సినిమా రిజల్ట్ ఊహించినట్టుగా అయితే రాలేదు. ఇక నెక్స్ట్ ధనుష్ చేసే సినిమాపై కోలీవుడ్ లో క్రేజీ అప్డేట్ వచ్చింది. ధనుష్ 55వ సినిమాగా ఒక క్రేజీ డైరెక్టర్ తో సినిమా లాక్ చేసుకున్నాడు. అమరన్ తో లాస్ట్ ఇయర్ సూపర్ హిట్ అందుకున్న రాజ్ కుమార్ పెరియసామి తో ధనుష్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ధనుష్ 55వ సినిమాగా ఇది వస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా బుట్ట బొమ్మ పూజా హెగ్దే నటిస్తుంది. కాంచన 4 తో పాటు జన నాయగన్ లో.. కోలీవుడ్ లో పూజా హెగ్దే వరుస ఆఫర్లు అందుకుంటుంది. తెలుగులో ఆమెకు సరైన ఛాన్స్ లు లేకపోయినా కూడా తమిళ మేకర్స్ మాత్రం ఆమెను ఎంకరేజ్ చేస్తున్నారు. ఇప్పటికే కాంచన 4 తో పాటు జన నాయగన్ లో నటిస్తున్న పూజా హెగ్దేకి ధనుష్ సినిమా ఆఫర్ కూడా మంచి బూస్టింగ్ ఇస్తుంది. డైరెక్టర్ రాజ్ కుమార్ అమరన్ తోనే తన ప్రత్యేకమైన శైలి చూపించారు. ఒక దేశభక్తి కథను.. వీర జవాన్ స్టోరీతో కమర్షియల్ సక్సెస్ అందుకోవడం అన్నది అంత ఈజీ థింగ్ కాదు. ఈ విషయంలో రాజ్ కుమార్ ప్రతిభని మెచ్చుకోవాలి. శివ కార్తికేయన్ తో అమరన్ తీసి వెంటనే ధనుష్ సినిమా ఛాన్స్ పట్టేశాడు రాజ్ కుమార్. ఐతే ధనుష్ కూడా వర్సటైల్ యాక్టర్ అతనితో కూడా ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్ట్ చేసే ఛాన్స్ ఉంది. ధనుష్ తో పూజా హెగ్దే జోడీ కడుతుండటంతో బుట్ట బొమ్మ ఫ్యాన్స్ కూడా హ్యాపీ అని చెప్పొచ్చు. రాజ్ కుమార్ ధనుష్ తో ఎలాంటి సినిమా చేస్తాడు.. కుబేర, ఇడ్లీ కొట్టు తర్వాత ధనుష్ ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తారన్న విషయంపై ఆడియన్స్ లో ఆసక్తి మొదలైంది. అమరన్ తర్వాత ఈ కథ మీద ఏడాది పాటు పనిచేసిన రాజ్ కుమార్ ఫైనల్ గా త్వరలో ధనుష్ సినిమా స్టార్ట్ చేయబోతున్నారని తెలుస్తుంది. మరి ఈ సినిమా అమరన్ రేంజ్ సక్సెస్ అందుకుంటుందా దాన్ని మించి వర్క్ అవుట్ అవుతుందా అన్నది చూడాలి. ధనుష్ తో సినిమా అంటే ఇటు తెలుగులో కూడా మార్కెట్ బాగుంటుంది. ఆల్రెడీ తెలుగు దర్శకులతో కూడా మరో సినిమా చేసేలా ధనుష్ డిస్కషన్స్ ఉన్నట్టు తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ విషయాలు త్వరలో తెలుస్తాయి. ఐతే రాజ్ కుమార్ సినిమాతో మాత్రం ధనుష్ మరోసారి తన వర్సటాలిటీ చూపించేలా చేస్తున్నాడని తెలుస్తుంది. ధనుష్ ఫ్యాన్స్ ఈ సినిమా పై సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.


## కియారా చెప్పేసింది కాస్కోండిక!



అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్దమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్ద్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్ఫర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. కమల్ ఔర్ మీనా టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మనిహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు. సాహిబ్ బివి ఔర్ గులాం, దిల్ ఏక్ మందిర్–, ఫూల్ ఔర్ పత్తర్, పకీజా లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది.

## ఇండియన్ బాక్సాఫీస్ గోల్డెన్ లెగ్

రష్మిక మందన్న.. ప్రస్తుతం ఈమె దూకుడు చూస్తుంటే ఎంతటి వారికైనా ఆశ్చర్యం వేయక మానదు. వరుస పెట్టి సినిమాలు ప్రకటిస్తూ.. ఆ సినిమాలతో వందల కోట్ల క్లబ్లో చేరుతూ సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటివరకు ఏ హీరోకి కానీ ఏ హీరోయిన్ కి కానీ సాధ్యం కానీ రికార్డులను క్రియేట్ చేస్తూ అతి చిన్న వయసులోనే "ఇండియన్ బాక్స్ ఆఫీస్ గోల్డెన్ లెగ్" గా పేరు దక్కించుకుంది రష్మిక మందన్న. తన నటనతో కమర్షియల్ సక్సెస్ లు అందుకోవడమే కాకుండా అద్భుతమైన పాత్రల ఎంపికతో తనకంటూ ఒక అభిరుచిని ఏర్పరచుకుంది. ముఖ్యంగా రష్మిక ఏదైనా పాత్ర చేస్తోంది అంటే కచ్చితంగా అది జనాలలోకి వెళ్తుంది అనే నమ్మకం ఆడియన్స్ లో కూడా పెరిగిపోయింది. అలా తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉండగా.. ఛలో సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కిరిక్ పార్టీ అనే సినిమాతో తన నటన జీవితాన్ని ఆరంభించింది. ఆ తర్వాత పలు చిత్రాలు చేస్తూ వచ్చిన ఈమెకు సుకుమార్ – అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప సినిమాతో అదృష్టం పట్టుకుంది అని చెప్పాలి. ఆ తర్వాత చేసిన పుష్ప2, యానిమల్, ఛావా, సికందర్, కుబేర, థామా అంటూ వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా వందల కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. మరి ఏ సినిమాకు ఎంత కలెక్షన్స్ వసూలు చేసింది అనే విషయం ఇప్పుడు ఒకసారి చూద్దాం. దేశవ్యాప్తంగా.. పుష్ప సినిమాతో రూ.370 కోట్లు, పుష్ప 2 సినిమాతోరూ.1469.95 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించిన రష్మిక.. ఆ తర్వాత వచ్చిన యానిమల్ సినిమాతో రూ. 556 కోట్లు వసూలు చేసి మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది మొదట్లో బాలీవుడ్నటుడు విక్కీ కౌశల్తో కలిసి ఛావా సినిమా చేసిన రష్మిక.. ఈ సినిమాతో దాదాపు 800 కోట్లకుపైగా వసూలు రాబట్టింది. ఆ తర్వాత సల్మాన్ ఖాన్ సరసన సికందర్ మూవీ చేసింది. అయితే



ఈ సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద సుమారుగా 200 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. ఇక తర్వాత తెలుగులో ధనుష్ – నాగార్జున కలయికలో శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కుబేర సినిమాలో కూడా హీరోయిన్గా నటించింది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద 130 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. రీసెంట్ గా దీపావళి సందర్భంగా బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానాతో కలసి థామా సినిమా చేసింది. ఈ సినిమా కూడా సుమారుగా 100 కోట్ల క్లబ్లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక దీన్ని బట్టి చూస్తే పుష్ప సినిమాతో మొదలైన రష్మిక విజయపరంపర వరుస చిత్రాలతో.. 100 కోట్ల క్లబ్లో చేరుతూ అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇలా మొత్తంగా 6 చిత్రాలతో వరుసగా 100 కోట్ల క్లబ్లో చేరుతూ డబుల్ హ్యాట్రిక్ సొంతం చేసుకుంది రష్మిక మందన్న. ఇప్పుడు ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈమె.. మరొకవైపు మైసా, రెయిన్బో చిత్రాలు కూడా షూటింగ్ దశలో ఉన్నాయి. ఏది ఏమైనా ఈ వరుస విజయాలు.. కలెక్షన్లను బట్టి చూస్తే రష్మికను ఇండియన్ బాక్సాఫీస్ గోల్డెన్ లెగ్ అనడంలో సందేహం లేదని పలువురు కామెంట్లు చేస్తున్నారు.

## శ్రీలీల.. ఎన్ని రోజులు ఇలా

ఒక హీరోయిన్ తొలి సినిమా ఫ్లాప్ అయితే.. మళ్లీ అవకాశాలు దొరకడం కష్టమే. కానీ శ్రీలీల విషయంలో మాత్రం దీనికి భిన్నంగా జరిగింది. తెలుగులో తన తొలి సినిమా 'పెళ్ళి సంద–డి' డిజాస్టర్ అయినా.. అందులో తన అందచందాలు, డ్యాన్సులు యూత్కు బాగా నచ్చేశాయి. దీంతో తెలుగులో శ్రీలీలకు మంచి ఛాన్సులే వచ్చాయి. అందులోనూ రెండో చిత్రం 'ధమాకా' పెద్ద హిట్టయి శ్రీలీల డ్యాన్సులకు ఇంకా మంచి పేరు రావడంతో ఆమె వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకపోయింది. కెరీర్ ఆరంభంలోనే ఏకంగా మహేష్ బాబుతో 'గుంటూరు కారం'లో జట్టు కట్టే ఛాన్స్ లభించింది. అది కాక స్కంద, భగవంత్ కేసరి లాంటి క్రేజీ ప్రాజెక్టుల్లో నటించే అవకాశం అందుకుంది శ్రీలీల. కానీ 'ధమాకా' తర్వాత కథానాయికగా ఆమెకు ఒక్కటంటే ఒక్క సక్సెస్ లేదు. పైగా ఆమె పాత్రలు రొటీన్ అయిపోతుండడం.. తన నటన తేలిపోతుండడంతో శ్రీలీల కెరీర్ డోలాయమానంలో పడేలా కనిపిస్తోంది. ఒక్క 'భగవంత్ కేసరి'లో తప్పితే శ్రీలీల పెర్ఫామెన్సుకి ఎందులోనూ ప్రశంసలు దక్కలేదు. ఆమెవి కూరలో కరివేపాకు తరహా పాత్రలుగానే ఉంటున్నాయి. హీరోతో రొమాన్స్, కామెడీ చేయడం.. పాటల్లో డ్యాన్సులేయడం.. ఇదీ వరస. మొదట్లో క్యూట్గా అనిపించిన తన పాత్రలు, నటన.. తర్వాత ప్రేక్షకులకు మొనాటనస్గా తోస్తున్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్ట్రార్డినరీ మ్యాన్, రాబిన్హుడ్, జూనియర్.. ఈ సినిమాలు వేటిలోనూ తన పాత్రకు ప్రాధాన్యం లేదు. నటన గురించి చెప్పుకోవడానికేమీ లేదు. ఆ జాబితాలోకి కొత్తగా 'మాస్ జాతర'



కూడా వచ్చి చేరింది. ఇందులో శ్రీలీల పాత్ర, నటన తేలిపోయాయి. అసలే రవితేజ మార్కు రొటీన్ మాస్ మసాలా సినిమా.. అందులో వీక్ క్యారెక్టర్ పడడంతో శ్రీలీల మినిమం ఇంపాక్ట్ కూడా వేయలేకపోయింది. కేవలం డ్యాన్సుల్లో మాత్రం ఆమె మెరిసింది. కానీ సరైన పాత్ర, పెర్ఫామెన్స్ లేకుండా ఎన్నాళ్లిలా పాటల్లో మెరుపులతో సరిపెడుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుధ కొంగర దర్శకత్వంలో రానున్న 'పరాశక్తి'లో మ్మాత్రం ఆమె కొత్తగా అనిపించే, పెర్ఫామెన్స్కు స్కోప్ ఉన్న పాత్ర చేస్తన్నట్లు కనిపిస్తోంది. అదైనా ఆమె కెరీర్ను మారుస్తుందేమో చూడాలి.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

## - అధికారులను ఆదేశించిన సిఎస్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మిర్జాగూడ ప్రాంతంలో నేడు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .రామకృష్ణారావు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్య సాయం కోసం హైదరాబాద్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు.

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

మొదటి పేజీ తరువాయి

సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్‌ను మంత్రిని చేశామని, ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్‌లను చేశాం. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలా మంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

# ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం

మొదటి పేజీ తరువాయి

15న జరిగిన ఓ పెళ్లివేడుకలో సందడిగా గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమరవాం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిలరెడ్డి అనే యువతి కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల తల్లి, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనాస్థలానికి వచ్చి బోరున విలపించారు.

# ప్రమాద ఘటనపై ప్రజల ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

నిలదీశారు. అనేకసార్లు రోడ్డు విస్తరణ చేయాలని చెప్పినా నిర్లక్ష్యం చేశారని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. స్థానికులు నిరసన తెలపడంతో ఘటన స్థలం నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లిపోయారు. ఈ రోడ్డు ప్రమాదం హృదయాలను కలిచివేస్తుంది. బస్సు, టిప్పర్ వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# బస్సు ప్రమాద ఘటనపై కెసిఆర్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

మొదటి పేజీ తరువాయి

నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# పత్తి కొనుగోళ్లతో సిసిఐ నిబంధనలు మార్చాలి

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# ఈ ప్రమాదం యాదృచ్ఛికం మాత్రమే

మొదటి పేజీ తరువాయి

19 మంది మరణించడం దురదృష్టకరమని మల్లు రవి అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్లు బాగోలేకపోవడం వల్ల, కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయకపోవడం వల్ల ఈ యాక్సిడెంట్ జరిగిందని అంటున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు ఎంతో బాగుంది.. అయినా ఓఆర్ఆర్ మీద ఎన్ని యాక్సిడెంట్లు జరిగాయని ప్రశ్నించారు. రోడ్డు మంచిగుందా.. మంచిగ లేదా అని దానివల్ల యాక్సిడెంట్లు జరగవని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో యాక్సిడెంట్లు జరిగి చాలామంది చనిపోయారు.. మా ప్రభుత్వంలోనూ చనిపోయారని అన్నారు. దీన్ని సమర్థించడం లేదని.. జరగకుండా ఉండాలని అనుకుంటానని వివరించారు. కానీ ఈ చావులను రాజకీయాలకు ఉపయోగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇది రెగ్యులర్‌గా జరిగిన యాక్సిడెంట్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎన్ని గారడీ విద్యలు చేసినా, మాయమాటలు చెప్పినా ప్రజలు మోసపోరని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. వాస్తవంగా ఏం జరుగుతుందో దాని ప్రకారమే ఓట్లు వేస్తారని తెలిపారు.

# పాపన్నపేటలో ఏబివిపి ధర్నా రాస్తా రోకో

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, నవంబర్ 03 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రమైన పాపన్నపేటలో సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ విభాగ్ సంఘటన్ మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ రూ. 8.500 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయంబర్స్మెంట్ పెండింగ్ లో పెట్టి విద్యార్తుల జీవితాలతో చెలగాటమాడుతున్నారున్నారని,ప్రభుత్వానికి వైన్స్ టెండర్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల మీద లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న కనీసం ఇప్పటివరకు విద్యార్థుల గురించి మాట్లాడిన ఎమ్మెల్యేలు గాని,మంత్రులు లేరనీ ఆరోపించారు. బకాయిలు విడుదల చేయకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను రాష్టంలో ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు. స్కాలర్షిప్స్ ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు సంతోష్. కార్యదర్శి వినయ్ ఏబీవీపీ నాయకులు విక్రం, వంశీ, నిఖిల్ రెడ్డి, ఆదిలక్ష్మి, అశ్విని, సుజాత, శివ, విఘ్నేశ్వర్, ప్రవీణ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

మొదటి పేజీ తరువాయి

వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండే÷-ళ్లైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ. 4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్‌బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ. 100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు. తమ వద్ద నిధులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ఈ మాటలు చెప్పారని చెప్పారు. మరో ఎమ్మెల్యే వంద కోట్లు కావాలంటూ ప్రపంచ బ్యాంక్‌కు అప్లికేషన్ పెట్టుకున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పారన్నారు. ఇప్పటి వరకు ఆ నియోజకవర్గానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. అక్కడ చేయని అభివృద్ధి.. జూబ్లీహిల్స్ ఎలా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ. 4వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. నోటిఫికేషన్లు లేవు కానీ.. లూటిఫికేషన్ మాత్రం చేస్తున్నారుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇవ్వాలంటున్న నిరుద్యోగులను లాఠీలతో కొడుతున్నారని తెలిపారు. ఆడబిడ్డతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని అన్నారు. మాగంటి గోపీనాథ్ గుర్తుకు వచ్చి సునీతమ్మ ఏడిస్తే.. కాంగ్రెస్ మంత్రులు ఆమెను అవమానించారని మండిపడ్డారు. కన్నీళ్లను కూడా రాజకీయం చేస్తే దౌర్భాగ్యులు ఈ కాంగ్రెస్ నేతలని విమర్శించారు. ఏం చేసేది లేకపోతే.. కుర్చీలో ఎందుకు కూర్చున్నావని ప్రజలు రేవంత్ రెడ్డిని నిలదీస్తున్నారని అన్నారు. హైదరాబాద్ బోరబండలో బీఆర్ఎస్ వర్కింగ్



ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్సార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బోరబండలో వచ్చిన జనాన్ని చూస్తుంటే గెలుపు పక్కా అని తెలిపోయిందని అన్నారు. మెజార్టీ ఎంత అనేది తేలాల్సి ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎలా ఉండే తెలంగాణ.. ఇప్పుడు ఎలా అయ్యిందో అందరూ ఆలోచించాలని జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ సూచించారు. తులం బంగారం ఇస్తామని చెప్పి... మెడలో ఉన్న గొలుసులు కూడా లాక్కొంటున్నారని మండిపడ్డారు. సర్దార్ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని.. వాళ్లను పెట్టిన హింసకు సమాధానం చెప్పాల్సిన టైమ్ వచ్చిందని అన్నారు. హిట్లర్ వంటి నియంతలకు కూడా పరాభవం తప్పలేదని.. ఇక రేవంత్ రెడ్డి ఎంత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఓటేయకపోతే జూబ్లీహిల్స్ పథకాలు రద్దు చేస్తామని రేవంత్ బెదిరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎవడబ్బ సొమ్మని పథకాలు బంద్ చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను గెలిపించండి.. కాంగ్రెస్ గల్లా పట్టి పథకాలు అమలు చేపిస్తామని స్పష్టం చేశారు. రంజాన్ తోఫా లేదు.. బతుకమ్మ చీర లేదు.. క్రిస్మస్ గిఫ్ట్ లేదు.. అన్ని బంద్ అయ్యాయని అన్నారు. హైదరాబాద్‌ను బర్బాద్ చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 4 కోట్ల మంది ప్రజల తరఫున 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు చెప్పబోతున్నారని వ్యాఖ్యానించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దొంగ ఓట్లు వేస్తారంటా.. పైసలు ఇచ్చి ఓట్లు కొంటారంటా.. పైసలు ఇస్తే తీసుకొని.. కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు.

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్–బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు

మొదటి పేజీ తరువాయి





సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ. 1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ. 2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ. 1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్–1, టన్నెల్–2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ. 1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ. 2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ. 4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ. 1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ. 1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు.





# రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనలకు లోబడి కొనుగోలు జరపాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, నవంబర్ 03 : రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలో గల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, మండల తహశీల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 3 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సిసిఐ కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో పత్తి ఉత్పత్తి తక్కువ అయిందని, సిసిఐ ద్వారా మద్దతు ధరతో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం

## - జిల్లాలో 1కోటి48 లక్షల పిల్లలు విడుదల చేస్తాం - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## - మల్కపేట రిజర్వాయర్‌లో ఉచిత చేపపిల్లల విడుదల - హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 03 : మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100% సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి..

జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మల్కపేట జలాశయంలో 7 లక్షల 50 వేలకు పైగా చేప పిల్లలను విడుదల చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. 100 శాతం సబ్సిడీతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో వచ్చే 10 రోజుల్లోగా చేప పిల్లలను విడుదల చేస్తామని అన్నారు. దీనికోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, డీఏఓ అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

## - అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు - పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 03 : రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. లికపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - ప్రజావాణికి 149 దరఖాస్తులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 03 : ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నల్గొండ, నవంబర్ 03 : ప్రజావాణిఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన పిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్లగొండ జిల్లా కేంద్రానికి వస్తారని దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సోమవారం మొత్తం ఫిర్యాదులు (90) రాగా, జిల్లా అధికారులకు (41) రెవిన్యూ శాఖకు (49) వచ్చాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి. రాజ్ కుమార్,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,నల్గొండ ఆర్డీవో .వై అశోక్ రెడ్డి ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.



# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నల్గొండ, నవంబర్ 03 : మండల ప్రత్యేక అధికారులు మండలాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చెప్పారు. ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లాలో అక్కడక్కడ ఆడపిల్లల విషయంలో జరుగుతున్న సంఘటనలు,బాల్యవివాహాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై అలాంటివి జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని,ఇందుకుగాను మండలాలలో పాఠశాలలు, విద్యాసంస్థలు సందర్శించినప్పుడు వారికి అవగాహన కల్పించాలని, ఎవరైనా ఆడపిల్లల పట్ల అత్యాచారాలకు పాల్పడినట్లయితే కఠినంగా శిక్షించబడతారన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సైతం మండలాధికారులు పర్యవేక్షించాలని అన్నారు నిర్మాణ పనులపై దృష్టి సారించి త్వరత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓవై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# పత్తి రైతులు ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నల్గొండ, నవంబర్ 03 : పత్తి రైతులు ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని అప్పుడే తేమ ఎక్కువగా లేకుండా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు, మర్రిగూడ లలో సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సిసిఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు .రైతులు ఉదయం పూట కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని, ముఖ్యంగా చలికాలం ఉదయం సమయంలో మంచు వల్ల తేమ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, అలా కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తీసినట్లైతే తేమ తక్కువగా ఉంటుందని తెలిపారు. మిల్లులలో సరైన స్థలం ఉన్నట్లయితే ఒకటి లేదా రెండు రోజులు పత్తిని మిల్లులో ఉంచుకునేందుకు అవకాశం కల్పించాలని ఆమె మిల్లు యాజమాన్యానికి సూచించారు. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, సిసిఐ అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com